


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 139 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 25 సెప్టెంబర్ 2025 | వెల : 4/-





### భారీగా మావోయిస్టుల లొంగుబాటు

- ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లా ఎస్పి గౌరవ్ రాయ్ ఎదుట లొంగిపోయిన 71 మంది మావోయిస్టులు
- వీరిలో 50 మంది పురుషులు, 21 మంది మహిళలు
- అందులో 30 మందిపై రూ.64 లక్షల రివార్డు




### ప్రయాణం... భారమే

- అమెరికా వద్దంటోంది..
- ఐదు దేశాలు... రా రమ్మంటున్నాయ్
- హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలు





### ఉద్యోగులకు భారతీయ రైల్వే గుడ్‌న్యూస్

- 78 రోజుల బోనస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం..!
- 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ.1865.68 కోట్ల బోనస్
- బిహార్‌లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

## స్థానిక సంస్థల ఎన్నికలకు

# ముహూర్తం?




- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం
- రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామపంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీ లు, 565 ఎంపీపీలు, 565 జడ్పీటీసీలు, 31 జడ్పీ చైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు
- ప్రభుత్వం పరిశీలన తర్వాత ప్రత్యేక జీవోను జారీ
- రిజర్వేషన్లను తేల్చాల్సిన బాధ్యతను పంచాయతీరాజ్ శాఖకు అప్పగించడంతో ఆ శాఖ దాదాపుగా ఖరారు

### 29న స్థానిక షెడ్యూల్ విడుదల?

- స్థానిక సంస్థల ఎన్నికలను రెండు లేదా మూడు దశల్లో నిర్వహించాలని జిల్లాల కలెక్టర్ల నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు

హైదరాబాద్

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతున్నటం తో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లే ప్రధాన అంశంగా ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉంది. ఇక ఎంత మాత్రం ఆలస్యం చేయకుండా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావడంతో ఆ ప్రక్రియ చివరి అంకానికి చేరింది. రిజర్వేషన్లను తేల్చాల్సిన బాధ్యతను పంచాయతీరాజ్ శాఖకు అప్పగించడంతో ఆ శాఖ దాదాపుగా ఖరారు చేసి ప్రభుత్వానికి మంగళవారం అందజేసినట్లు తెలుస్తోంది. ఇందుకు అవసరమైన క్షేత్రస్థాయి ఏ ర్పాట్లు జరిగిపోయాయి. ఇక రిజర్వేషన్లు కూడా తేలిపోవడంతో జిల్లాల్లో యంత్రాంతం సిద్ధంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామపంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 - మిగతా3లో



హంతకుడే సంతాప సభ

### పెట్టినట్లు ఉంది కాంగ్రెస్ పార్టీ తీరు

- కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారు.
- కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు
- 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే
- చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు
- సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్



- తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తాం
- నేటికీ ఈ దేశంలో అత్యంత వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనారిటీలవారు ఉన్నారు
- వారిలోని అర్హులైనవారికి అన్నింటా భాగస్వామ్యం లభించడం లేదు.. దేశం అంతటా ఇలానే ఉంది.
- తాము కుల గణన నిర్వహించి, ఈ దేశంలో దళితులు, అత్యంత వెనుకబడిన తరగతుల నిజమైన జనాభాను చూపించాలనుకుంటున్నాం

### బీహార్‌లో విజయానికి.. రాహుల్ 10 పాయింట్ల ప్రణాళిక

# అన్నింటిలో విఫలం

- కాంగ్రెస్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆగ్రహం
- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పిన డిక్లరేషన్లు అమలు చేయడం లేదు
- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు
- గ్రూప్ వన్ పోస్టులను కనీసం భర్తీ చేయలేకపోతుంది
- ఈ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని దుయ్యబట్టారు.



హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశం బుధవారం జరిగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పదాధికారులకు రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం రామచందర్ రావు మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఇప్పటి వరకు ఒరిగింది ఏమి లేదని విమర్శించారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పిన డిక్లరేషన్లు అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని వ్యాఖ్యలు చేశారు. గ్రూప్ వన్ పోస్టులను కనీసం భర్తీ చేయలేకపోతుందని.. ఈ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. ఎంబీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం విశ్వకర్మ - మిగతా3లో



### నాలుగు రాజ్యసభ స్థానాలు.. మూడు వేర్వేరు ఎన్నికలు!

- జమ్ముకశ్మీర్‌లో చాలాకాలం నుంచి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు
- దాదాపు నాలుగేళ్లుగా నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ
- వీటితోపాటు పంజాబ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి కూడా ఎన్నికలు
- జమ్ముకశ్మీర్‌లో ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు మూడు వేర్వేరు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడి

## గ్రూప్-1 నియామకాలకు

# లైన్ క్లియర్




- నియామకాలు జరుపుకోవచ్చు
- గ్రూప్-1 ర్యాంకర్లకు గుడ్‌న్యూస్..
- తెలంగాణ హైకోర్టులో టీజీపీఎస్సీకి భారీ ఊరట
- అయితే ఆ నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని రిక్రూట్‌మెంట్ బోర్డుకు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం
- టీజీపీఎస్సీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తదుపరి విచారణను వచ్చే నెలకి వాయిదా
- గ్రూప్-1 మెయిన్స్ ర్యాంకింగ్‌లో అవకతవకలు జరిగాయన్న అభ్యంతరాల నడుమ దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు..

హైదరాబాద్

గ్రూప్-1 మెయిన్స్ విషయంలో టీజీపీఎస్సీకి తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ర్యాంకులను రద్దు చేస్తూ.. మెయిన్స్ పేపర్లను మళ్లీ దిద్దాలన్న సింగిల్ బెంచ్ తీర్పును బుధవారం డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. దీంతో గ్రూప్-1 నియామకాలకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట ఇస్తూ నియామకాలు జరుపుకోవచ్చని.. అయితే ఆ నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని రిక్రూట్‌మెంట్ బోర్డుకు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. టీజీపీఎస్సీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తదుపరి విచారణను వచ్చే నెలకి వాయిదా వేసింది. గ్రూప్-1 మెయిన్స్ ర్యాంకింగ్‌లో అవకతవకలు జరిగాయన్న అభ్యంతరాల నడుమ దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు.. ఆ ర్యాంకులను రద్దు చేస్తూ ఈ నెల 9వ తేదీన సంచలన తీర్పు ఇచ్చింది. తిరిగి రీవాల్యుయేషన్ నిర్వహించాలని, - మిగతా3లో

# బీహార్‌లో విజయానికి.. రాహుల్ 10 పాయింట్ల ప్రణాళిక

**న్యూఢిల్లీ:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి గెలిస్తే, రూ. 25 కోట్లకు పైగా విలువైన ప్రైవేట్, ప్రభుత్వ కాంట్రాక్టులలో అత్యంత వెనుకబడిన తరగతులకు (ఈబీసీ) రిజర్వేషన్లు కల్పిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. పట్నాలో జరిగిన అతి పిచ్రా న్యాయ సంకల్ప్ సింపోజియంలో రాహుల్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని హామీనిచ్చారు. నేటికీ ఈ దేశంలో అత్యంత వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనారిటీలవారు ఉన్నారు. వారిలోని అర్హులైనవారికి అన్నింటా భాగస్వామ్యం లభించడం లేదు. దేశం అంతటా ఇలానే ఉంది. తాము కుల గణన నిర్వహించి, ఈ దేశంలో దళితులు, అత్యంత వెనుకబడిన తరగతుల నిజమైన జనాభాను చూపించాలనుకుంటున్నామని రాహుల్ పేర్కొన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై విమర్శలు గుప్పిస్తూ, జేడీయూ ప్రభుత్వం ఈబీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నదని ఆరోపించారు. న్యాయ సంకల్ప్ సింపోజియంలో పది అంశాల తీర్మానాన్ని రాహుల్



ఆవిష్కరించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చినప్పుడు దీనిని అమలు చేస్తామని తెలిపారు. 'ఎక్స్'లో కాంగ్రెస్ పోస్ట్ లోని వివరాల ప్రకారం పది అంశాలు..

1. అత్యంత వెనుకబడిన తరగతులపై దురాగతాల నివారణ చట్టానికి ఆమోదం.
2. పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో ఈబీసీలకు రిజర్వేషన్లను 20శాతం నుండి 30శాతానికి పెంచడం.
3. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేయడానికి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌ను సవరించడం.
4. నియామకాలలో సముచితమైనది కాదు (ఎన్ఎఫ్ఎస్) నిబంధన చెల్లదని ప్రకటించడం.
5. ఈబీసీ జాబితా రూపకల్పనలో సమతుల్యానికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం.
6. భూమిలేని కుటుంబాలకు భూమిని కేటాయించడం.
7. పట్టణ ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఈబీసీల గుర్తింపునకు ప్రత్యేక చర్యలు.
8. విద్యా హక్కు చట్టం (2010) కింద ప్రైవేట్ పాఠశాలల్లో రిజర్వ్ చేసిన సీట్లలో సగం ఈబీసీ, ఓబీసీ, దళిత, గిరిజన వర్గాల పిల్లలకు కేటాయింపు.
9 రూ.25 కోట్ల వరకు ప్రభుత్వ కాంట్రాక్టులలో ఈబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించడం.
10. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(5) కింద అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలలో రిజర్వేషన్లను వర్తింపజేయడం.

బీహార్ ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం ప్రముఖ పార్టీల మధ్య సీట్ల పంపకాల చర్చలు కొనసాగుతున్నాయి.

# ప్రయాణం... భారమే

**ముంబై :** అమెరికాలో ఉద్యోగం సాధించి స్థిరపడాలనే ఎందరో భారతీయ నిపుణుల ఆశలకు ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధన గట్టి దెబ్బ కొట్టింది. హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలుగా మారింది. దీంతో అమెరికాలో ఉద్యోగం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారడంతో, నైపుణ్యం కలిగిన భారతీయులు ఇతర దేశాల వైపు చూస్తున్నారు. మెరుగైన అవకాశాలు, సులభమైన వీసా నిబంధనలు అందిస్తున్న పలు దేశాలు వారికి ఆశాకిరణంగా కనిపిస్తున్నాయి.ప్రస్తుతం భారతీయ నిపుణులకు అత్యంత ఆకర్షణీయమైన దేశంగా కెనడా నిలుస్తోంది. అక్కడి ఫెడరల్ స్కిల్డ్ వర్కర్ ప్రోగ్రామ్ ద్వారా విదేశీ నిపుణులు సులభంగా వర్క్ వీసా పొందవచ్చు. ముఖ్యంగా ఐటీ రంగంలో విస్తృత అవకాశాలు ఉండటం, శాశ్వత నివాసం (పీఆర్) ప్రక్రియ కూడా సులభతరం కావడంతో చాలామంది కెనడాను ఎంచుకుంటున్నారు.యూరప్‌లో ఆర్థికశక్తిగా పేరొందిన జర్మనీ కూడా నిపుణులకు మంచి గమ్యస్థానంగా ఉంది. ముఖ్యంగా తయారీ, ఇంజినీరింగ్ రంగాల్లో ఇక్కడ ఉద్యోగాలు పుష్కలంగా ఉన్నాయి. జాబ్ సీకర్ వీసాతో ఆరు నెలల పాటు అక్కడే ఉండి ఉద్యోగం వెతుక్కునే సౌలభ్యం ఉంది. ఉద్యోగం లభించగానే దాన్ని వర్క్ పర్మిట్‌గా మార్చుకోవచ్చు. యూరోపియన్ యూనియన్ బ్లూ కార్డ్ ప్రోగ్రామ్ కూడా జర్మనీలో పనిచేయడానికి మార్గం సుగమం చేస్తోంది.ఆసియాలోనే మంచి అవకాశాలు కోరుకునే వారికి సింగపూర్ సరైన ఎంపిక. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, మార్కెటింగ్ రంగాల్లో నైపుణ్యం ఉన్నవారికి 'ఎంప్లాయ్‌మెంట్ పాస్ (ఈపీ)' ద్వారా వీసా ప్రక్రియ వేగంగా పూర్తవుతుంది. ఇక్కడ జీతాలు కూడా చాలా ఆకర్షణీయంగా ఉండటం మరో ప్రత్యేకత.మధ్యప్రాచ్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) భారతీయులకు మరో గొప్ప అవకాశం. ఇక్కడ వీసా ప్రక్రియ చాలా సులభం, పైగా ఆదాయపు పన్ను లేకపోవడం అతిపెద్ద ప్రయోజనం. ఐటీ, హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ, నిర్మాణ రంగాల్లో ఉద్యోగాలు అధికం. భారతదేశానికి దగ్గరగా ఉండటం, పన్ను రహిత జీతం వంటి కారణాలతో యూఏఈ వైపు మొగ్గు చూపుతున్నారు.అదేవిధంగా, ఆస్ట్రేలియా కూడా మెరుగైన జీవన ప్రమాణాలు, అనుకూలమైన పని వాతావరణంతో నిపుణులను ఆకర్షిస్తోంది. జనరల్ స్కిల్డ్ మైగ్రేషన్ (జీఎస్ఎం) ప్రోగ్రామ్ ద్వారా నైపుణ్యం కలిగిన వారికి మార్గం సులభం.




ఐటీ, ఇంజినీరింగ్, హెల్త్‌కేర్, విద్య వంటి రంగాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. మొత్తంగా, అమెరికా కొత్త నిబంధనల నేపథ్యంలో భారత నిపుణులు తమ కెరీర్ ప్రణాళికలను మార్చుకుంటూ, స్వాగతం పలుకుతున్న ఇతర దేశాల్లో తమ భవిష్యత్తును వెతుక్కుంటున్నారు.

**ప్రయాణం...భారమే**

మెరికా అధ్యక్షుడు భారత్ తమ మిత్ర దేశం, నరేంద్రమయోదీ తన మిత్రుడు అంటూనే దెబ్బమీద దెబ్బ కొడుతున్నాడు. ఇప్పటికే టారిఫ్‌లు విధించారు. తాజాగా హెచ్?1బీ వీసాలో లాటరీ సిస్టం రద్దు చేశారు. అమెరికా వెళ్లేవారు లక్ష డాలర్లు చెల్లించాలని నిబంధన విధించారు. తాజాగా అమెరికా విమాన ప్రయాణ చార్జీలు కూడా పెంచేశారు. అమెరికా నుంచి ఇండియాకు విమాన ప్రయాణం ఎప్పుడూ ఆసక్తికరం, కానీ ధరలు సీజన్, బుకింగ్ సమయం, ఎయిర్‌లైన్ మీద ఆధారపడి మారతాయి.2025 సెప్టెంబర్?అక్టోబర్ మధ్య ?ఇఅమెరికా నుంచి ఇండియాకు రౌండ్?ట్రిప్ టికెట్లు సగటున 500 నుంచి 800 డాలర్ల మధ్య ఉన్నాయి. ఒక్కో వై టికెట్లు 300 నుంచి 400 నుండి మొదలవుతాయి. డల్లాస్ నుండి ఇండియాకు ధరలు 495?670 (సెప్టెంబర్ 20, 2025 డేటా). ఇదే డల్లాస్ టు ఇండియా (2 రోజుల క్రితం) రూ.49,500 నుంచి రూ.60 వేలు. న్యూయార్క్ టు ముంబై 584 (కువైట్ ఎయిర్‌వేస్, అక్టోబర్ 7?14). వాషింగ్టన్ టు ఢిల్లీ రూ.339 నుంచి (ఎయిర్ ఇండియా, ఒక్కో వై). ఆఫ్?పీక్ సీజన్ (సెప్టెంబర్)లో ధరలు తక్కువగా ఉంటాయి, అయితే పీక్ సీజన్ (డిసెంబర్)లో 1,300 డాలర్ల వరకు పెరుగుతాయి. ఇండియా నుండి అమెరికాకు వెనక్కి వస్తే, టికెట్లు రూ41 వేలు(490 డాలర్లు) నుంచి?మొదలవుతాయి. డల్లాస్ ధరలు గత రెండు రోజుల్లో స్థిరంగా ఉన్నాయి, కానీ డిమాండ్‌తో మారే అవకాశం ఉంది.

**ఈ ఏడాది ధరల ట్రెండ్స్..**

ఫ్లైట్ ధరలు సీజన్, ఫెస్టివల్స్, వీక్‌డేస్‌పై ఆధారపడతాయి. 2025 ట్రెండ్స్ సెప్టెంబర్ (495?777) డాలర్లు, జనవరి, ఫిబ్రవరి (20% తక్కువ). డల్లాస్ నుండి ఇప్పుడు 495?670 డాలర్ల రేంజ్‌లో ఉంది. డిసెంబర్ (1,347 డాలర్లు సగటు), సమ్మర్, ఫెస్టివల్స్ (దీపావళి, హోలీ). డల్లాస్ ధరలు డిసెంబర్‌లో రూ.75,000 (900 డాలర్ల) వరకు పెరిగే అవకాశం. మంగళవారం, బుధవారం ఫ్లైట్స్ 20% చౌక. డల్లాస్ నుండి వీకెండ్ టికెట్లు 50? 100 డాలర్లు ఎక్కువ. గూగుల్ ఫ్లైట్స్ ప్రకారం, ధరలు టేకాఫ్‌కు ముందు 45 సార్లు మారతాయి. డల్లాస్ ధరలు రెండు రోజుల క్రితం రూ.49,500? రూ.60 వేలు నుంచి స్థిరంగా 590? 715 డాలర్ల రేంజ్‌లో ఉన్నాయి. 2025లో ఫ్లైట్ ధరలు 2?3% పెరిగే అవకాశం.

## ఉద్యోగులకు భారతీయ రైల్వే గుడ్‌న్యూస్




ఉద్యోగులకు భారతీయ రైల్వే తీపికబురు చెప్పింది. దీపావళి సందర్భంగా ఉద్యోగులకు 78 రోజుల ఉత్పత్తి ఆధారిత బోస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ మంగళవారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ.1865.68 కోట్ల బోనస్ చెల్లించనున్నది. ఈ సందర్భంగా కేంబినెట్ బిహార్‌లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. తర్వలోనే బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రూ.2,192 కోట్లతో రైల్వే డబ్లింగ్‌కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భక్తియార్‌పూర్-రాజ్‌గిర్-తిలయ్యా రైల్వేలైన్‌కు ఆమోదించింది. అలాగే, రూ.3,822.31 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా.. గతేడాది దాదాపు 11 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు కేంద్రం బోనస్ ఇచ్చింది. మోదీ ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకు రూ.2,029 కోట్ల బోనస్‌ను ఆమోదించింది. అర్హత కలిగిన రైల్వే ఉద్యోగికి 78 రోజులకు గరిష్టంగా రూ.17,951 చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని వివిధ రకాల రైల్వే ఉద్యోగులకు ఇవ్వనున్నారు. ఇందులో ట్రాక్ మెయింటెయినర్లు, లోకోమోటివ్ పైలట్లు, రైలు మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ సీ ఉద్యోగులు ఉన్నారు. 2024-25 సంవత్సరంలో రైల్వేల పనితీరు చాలా బాగుంది. రైల్వేలు రికార్డు స్థాయిలో 1614.90 మిలియన్ టన్నుల సరుకును.. దాదాపు 7.3 బిలియన్ల ప్రయాణికులను రవాణా చేశాయని ప్రభుత్వం తెలిపింది. నేషనల్ షిప్ బిల్డింగ్ మిషన్‌కు కేంద్ర మంత్రి కూడా ఆమోదం తెలిపారని వైష్ణవ్ వెల్లడించారు

## లేహ్ లద్దాక్‌లో తీవ్ర ఉద్రిక్తత.. కేంద్రం సంచలన నిర్ణయం



ఢిల్లీ: లద్దాఖ్‌లో ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలో నలుగురు మృతిచెందగా, 50 మందికిపైగా గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలంటూ విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. లేహ్ నగరంలో ఆందోళనకారులు బీజేపీ కార్యాలయాన్ని తగలబెట్టారు. పోలీసులతో ఘర్షణకు దిగారు. పెద్ద సంఖ్యలో యువత నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో నిరసనలపై కేంద్రం బ్యాన్ విధించింది. ఎలాంటి ఆందోళనలకు అనుమతి లేదని కేంద్రం స్పష్టం చేసింది. హింస చెలరేగడంతో లద్దాఖ్ ఉద్యమకారుడు, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ తన 15 రోజుల దీక్ష విరమించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కోరుతూ జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో ఆయన దీక్షను ముగించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో నగరంలో ఆంక్షలు విధించారు. వాంగ్‌చుక్ మాట్లాడుతూ.. ఇది 'జెన్-జెడ్ విప్లవం'గా అభివర్ణించారు. లద్దాఖ్‌ను 6వ షెడ్యూల్ కింద చేర్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ప్రదర్శనలపై నిషేధం విధించిన ప్రభుత్వం.. శాంతి భద్రతల దృష్ట్యా ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడే సమావేశాలు, ర్యాలీలపై నిషేధం విధించింది. ముందుగా అనుమతి లేకుండా ఎలాంటి ప్రకటనలు చేయరాదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ను 2019 ఆగస్టులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడంతో.. రాష్ట్ర హోదా, 6వ షెడ్యూల్ అమలు కోసం డిమాండ్లు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర హోదా, రాజ్యాంగపరమైన భద్రతలు కల్పించాలన్న డిమాండ్‌తో ఆందోళనకారులు లేహ్ రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారు.

## నాలుగు రాజ్యసభ స్థానాలు.. మూడు వేర్వేరు ఎన్నికలు..!



జమ్ముకశ్మీర్‌లో చాలాకాలం నుంచి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దాదాపు నాలుగేళ్లుగా నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటితోపాటు పంజాబ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ తెలిపింది. అయితే జమ్ముకశ్మీర్‌లో ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు మూడు వేర్వేరు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆ నాలుగు రాజ్యసభ స్థానాలు మూడు వేర్వేరు ద్వైవార్షిక సైకిళ్లలో ఉన్నాయని, కాబట్టి చట్టప్రకారం ఆ నాలుగు స్థానాలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది. ఈ మేరకు 'ఏకే వాలియా %జం% భారత ప్రభుత్వం (1994)' కేసులో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించింది. ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలు వేర్వేరు కేటగిరీలకు సంబంధించినవై ఉన్నప్పుడు ఆయా స్థానాలకు ఎన్నికలు వేర్వేరుగా నిర్వహించాలని నాడు ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. జమ్ముకశ్మీర్‌లో రెండు రాజ్యసభ స్థానాలు 2021 ఫిబ్రవరి 15న ఖాళీ కాగా, మరో రెండు స్థానాలు 2021 ఫిబ్రవరి 10 కంటే ముందు ఖాళీ అయ్యాయి. ఆప్ ఎంపీ సంజీవ్ అరోరా తన పదవికి రాజీనామా చేసి రాష్ట్ర క్యాబినెట్‌లో చేరడంతో పంజాబ్‌లో ఒక స్థానం ఖాళీ అయ్యింది. ఈ ఐదు స్థానాలకు ఇప్పుడు ఎన్నికలు జరగబోతున్నాయి. అక్టోబర్ 24న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం ఐదు గంటలకు ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

## భారీగా మావోయిస్టుల లొంగుబాటు



**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గఢ్‌లో 71 మంది మావోయిస్టులు బుధవారం లొంగిపోయారు. దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ సమక్షంలో లొంగిపోయిన ఈ మావోయిస్టులలో 50మంది పురుషులు, 21మంది మహిళలు ఉన్నారని సమాచారం. లొంగిపోయిన మావోయిస్టులలో 30 మందిపై రూ.64లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరంగా అమలు చేయడం, దీనికితోడు ప్రభుత్వ పునరావాస విధానం అమలు అవుతున్నందున నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. మావోయిస్టుల ఏరివేతను కేంద్ర ప్రభుత్వం మరింత ముమ్మరం చేస్తుండడంతో మావోయిస్టులు లొంగిపోతున్నారన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు గతంలో పలు విధ్వంసక సంఘటనలలో పాల్గొన్నారని బస్తర్ ఐజీ వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామన్నారు. మావోయిస్టులు హింసాయుత విధానాలు వీడేలా చేయడమే తమ ఉద్దేశమని, జనజీవన స్రవంతిలో కలిసే మావోయిస్టులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

**ఛత్తీస్‌గఢ్‌లో ఇద్దరు.. జార?ండ్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి**

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో ప్రస్తుతం భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. ఈ సందర్భంగా దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మా వోయిస్టులు మృతి చెందారు. అలాగే జార?ండ్‌లో కూడా భద్రతా బలగాలకు, మావో యిస్టుల మధ్య కాల్పులు జరగగా, ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు.

## ఇడ్లీ, దోశెపై జీఎస్టీ వద్దు




**చెన్నై :** గతంలో అనేక స్లాబులున్న జీఎస్టి లో సరళీకృతం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేవలం రెండు స్లాబులు మాత్రమే ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది. అది నిన్నటి నుంచి అమల్లోకి వచ్చింది. ఇది దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని.. పన్ను విధానంలో సరికొత్త చరిత్రకు నాంది పలుకుతుందని మోడీ ప్రకటించారు. ప్రజల జీవన విధానంలో కూడా మార్పు వస్తుందని.. ప్రజల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ జీఎస్టీ విధానంలో మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో నిరసనకు కారణమవుతోంది. దక్షిణాది రాష్ట్రాలలో కర్ణాటకలో కాంగ్రెస్, తెలంగాణలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్లో కూటమి, తమిళనాడులో డిఎంకె, కేరళలో వామపక్ష పార్టీ అధికారంలో ఉన్నాయి. కర్ణాటక మినహా మిగతా రాష్ట్రాలలో బిజెపి ఇంతవరకు సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఏర్పాటు చేసేందుకు అడుగులు వేస్తున్నప్పటికీ అవి అంతగా ఫలప్రదం కావడం లేదు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల అవసరాలు ఏమిటో.. ఏ విధంగా అయితే వారు ఆదరిస్తారో ఇప్పటివరకు బిజెపికి ఒక దిశ అంటూ లేకుండా పోయింది. పైగా నాయకత్వం మార్పులను ఎప్పటికప్పుడు చేపడుతూ ఉండడం ఇక్కడి రాష్ట్రాలలో బిజెపికి దెబ్బగా మారింది. అటువంటి వాటి నుంచి గుణ పాఠాలు నేర్చుకోకపోగా.. మరింత పనికిమాలిన నిర్ణయాలను బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్నది. అది అంతిమంగా ఇక్కడ ప్రజల జీవితాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తోంది.కేంద్ర ప్రభుత్వం తాజాగా జిఎస్టి విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ దక్షిణాది ప్రజలు ఇష్టంగా తినే ఇడ్లీ, దోశలపై జీఎస్టీ విధానాన్ని యధావిధిగా ఉంచడం పట్ల నిరసన వ్యక్తం అవుతుంది. ఉత్తరాది రాష్ట్రాలలో తినే చపాతి, పరోటా పై జిఎస్టి లేకుండా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలలో ప్రజలు ఇష్టంగా తినే ఇడ్లీ, దోశలపై ఐదు శాతం జిఎస్టి విధానాన్ని అమలు చేయడం పట్ల ఇక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర రాష్ట్రాలలోని ప్రజల తినే అల్పాహారాలపై పన్ను తొలగించి.. ఇక్కడి ప్రజలు తినే వంటకాలపై వివక్ష చూపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయాన్ని ఏపీ శాసనసభలో ఎమ్మెల్యే రామకృష్ణ ప్రస్తావించారు. అయితే దానిపై కూటమినేతలు ఎటువంటి మాటలు మాట్లాడలేదు. మరోవైపు కొందరు దక్షిణాది వంటకాలపై కేంద్రం కక్ష కట్టిందని.. జీఎస్టీతో ప్రజల తినే ఆహారంపై కూడా ఉక్కు పాదం మోపుతోందని ఆరోపిస్తున్నారు. కేంద్రం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

## హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది

# కాంగ్రెస్ పార్టీ తీరు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది కాంగ్రెస్ పార్టీ తీరు అని హరీశ్‌రావు విమర్శించారు. కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారు.

**రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా?**

రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా? కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**పూటకో మాట మాట్లాడి పరువు తీసుకుంటున్నరు..**

మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18.06.2025 నాడు ఏమన్నడు కృష్ణా బేసిన్ మీద 500 టిఎంసీలకు బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి, ఆ తర్వాత ఏ ప్రాజెక్టులైన కట్టుకోండి అన్నడు. మొన్న సెప్టెంబర్ 13న జరిగిన నీటి పారుదల శాఖ సమీక్షలో ఇదే ముఖ్యమంత్రి ఏమంటడు.. కృష్ణా జలాల్లో 904 టీఎంసీల వాటా సాధించి తీరాలె అంటడు. ఉత్తం ఏమో 763 టిఎంసీల రైట్ షేర్ అంటడు, ముఖ్యమంత్రి ఏమో ఓ సారి 500 టీఎంసీ అంటడు. ఓసారి 904 టీఎంసీలు అంటడు. పూటకో మాట మాట్లాడి పరువు తీసుకుంటున్నరు. వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారు అని హరీశ్‌రావు నిలదీశారు.

**నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు కేసీఆర్..**

కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు.. డబ్బా కొడుతున్నడు ఉత్తం. అదనపు టిఓఆర్ ప్రకారం, మేము కృష్ణా జలాల్లో మొత్తం 935 టీఎంసీల వాటా సాధించేందుకు గ్రౌండ్ తయారు చేసినం. 811 టీఎంసీలు, 195 సర్ ప్లస్ వాటర్ షేర్, 45 టీఎంసీల పోలవరం వాటర్. ఇప్పుడు వీళ్లు ఏం అంటున్నరు 904 టీఎంసీలే మా న్యాయమైన వాటా అంటున్నరు. ఒక బాధ్యత లేదు, రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. ఉత్తం ఏమంటారు.. 512:299 నీటి వాటాను బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చిందట. చారిత్రక అన్యాయాన్ని సరి చేస్తున్నరట. ఛీ నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు. ముఖ్యమంత్రి అంతే, నీళ్ల మంత్రి కూడా అంతే. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు.

**తెలంగాణకు తీరని చారిత్రక ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ**

కృష్ణాలో 299:512 వాటా ఇచ్చి, తెలంగాణకు తీరని చారిత్రక ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ. 18.10.2013 నాడు ఉమ్మడి ఏపీ జస్టిస్ శ్రీ కృష్ణ కమిటికి రిపోర్టు ఇచ్చింది. ఇదే రిపోర్టును శాసనసభలోనూ పెట్టారు. తెలంగాణకు కృష్ణాలో 299, ఏపీకి 512 ఇచ్చినం అని అందులో క్లియర్‌గా ఉంటుంది. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హక్కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**299ని మేం ఒప్పుకోలేదు..**

తెలంగాణ పట్ల మా చిత్తశుద్ధికి, నిజాయితీకి నిదర్శనం ఇది. 299ని మేం ఒప్పుకోలేదు. ట్రిబ్యునల్ వేయడంలో ఆలస్యం అవుతుందని మొదటి అపెక్స్ కౌన్సిల్ 2016లో చెప్పినం. రెండో అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో అడిగితే షకావత్ సుప్రీం కోర్టులో కేసు వాపస్ తీసుకోవాలని చెప్పిండు. అప్పుడు కేసు విత్ డ్రా చేసుకొని, సెక్షన్ 3ని సాధించింది బిఆర్ఎస్. మేం 299 శాశ్వత ఒప్పందం చేసుకుంటే, సెక్షన్ 3 ఎందుకు అడిగాము, అపెక్స్ కౌన్సిల్ ఎందుకు పోయాము, ఎందుకు సుప్రీంకు పోయాము? సెక్షన్ 3పై తెలంగాణ వాదనలు ముగింపు దశలో ఉన్నాయి. ఇలాంటి సమయంలో అవగాహన లేకుండా, పిచ్చి పిచ్చిగా మాట్లాడితే తీర్పును ప్రభావితం చేయవా? 17.2.2025 నాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న అగ్రిమెంట్ లో ఏముంది. అదే తాత్కాలిక ఒప్పందం వీళ్లు కూడా చేసుకున్నరు. దీని గురించి ఏమంటరు ఉత్తం? అందులో ఏముంది ఫైనల్ అవార్డు వచ్చే దాక 50:50 చేసుకుందామని మీ సెక్రెటరీ రాసిండు. అదే డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ 28 లెటర్లు రాసి అడిగింది. 299 మేము ఒప్పుకోము అని ఎంత ప్రయత్నం చేసినం. పోరాడినం. ఇన్ని చెప్పాక కూడా 299 కు బిఆర్ఎస్ ఒప్పుకున్నది అని దుష్ప్రచారం చేసే వాళ్లను ఏమనాలో.. వాళ్లే చెప్పాలె అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి**

సమక్క సాగర్‌పై డబ్బా ప్రచారం.. సమ్మక్క సారక్క బ్యారేజ్‌కు మంత్రి ఉత్తమ్ అనుమతులు సాధించినట్టు చెప్పుకుంటున్నడు. కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీఎంసీ ల సామర్థ్యంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం. అన్ని డైరెక్టరేట్ల నుంచి అన్ని రకాల అనుమతులు సాధించినం. బ్యారేజీ కట్టినం. నీటిని కూడా లిఫ్ట్ చేసుకుంటున్నం. కాంగ్రెస్ వచ్చాక ఓ అండ్ ఎం డబ్బులు ఇవ్వక దేవాదులకు నీళ్లు లిఫ్ట్ చేయకపోతే, బిఆర్ఎస్ నిలదీసింది కూడా. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్క ఎన్‌వోసీ మినహా అన్ని అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఆపడంలో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ సమ్మక్క సాగర్ విషయంలోనూ అదే చేసింది. 2023 ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎన్‌వోసీ రాకుండా చేసారు అని హరీశ్‌రావు తెలిపారు.

**నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు**

ఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్‌వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు బిల్డప్ ఇస్తున్నరు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. సమ్మక సాగర్ విషయంలో కాంగ్రెస్ చేసిందేం లేదు. అంతా డంబాచారం, డబ్బా ప్రచారం. ఆల్మట్టి హైట్ పెంపుపై ఎందుకు మౌనం.. తెలంగాణ కాంగ్రెస్, కర్ణాటక కాంగ్రెస్ కలిసి చేస్తున్న ద్రోహం ఇది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి, బిహార్‌కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నడు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదు. కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలి. కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? బనకచర్ల రూపంలో కృష్ణా నీళ్లను ఏపీ కొల్లగొడితే మౌనం. ఇప్పుడు కర్ణాటక కొల్లగొడుతుంటే మౌనం. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఈ నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే నువ్వు చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# బతుకమ్మ చీరల పంపిణీకి సర్వం సిద్ధం




**నిజామాబాద్ :** బతుకమ్మ చీరల పంపిణీకి సర్వం సిద్ధం చేశారు. జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) సభ్యులకు బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చీరలను రేవంతన్న కానుకగా అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు సంవత్సరానికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించింది.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని 18 సంవత్సరాలు నిండిన, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేసిన విషయం విధితమే. గత ప్రభుత్వం రేషన్ కార్డులో పేరున్న ప్రతీ మహిళకు రేషన్ డీలర్ల ద్వారా బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ పథకం కింద అందించిన చీరలు నాణ్యతగా లేవని మహిళలు వీటిని ధరించడం లేదని భావించి కాంగ్రెస్ ప్రభుత్వం గత బతుకమ్మ పండగకు చీరల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం నిలిపి వేసింది.దీంతో ప్రభుత్వంపై మహిళల కొంత వ్యతిరేకత వస్తుందని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఈ పథకాన్ని ఈ ఏడాది కొన సాగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరెలు అందించడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా ఈ పంపిణీ ప్రక్రియను చేపట్టింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.అక్కాచెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక పేరిట చేనేత చీరలను ఇందిరా మహిళ శక్తి పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసింది. మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే డ్రెస్ కోడ్ లో భాగంగా వారికి దసరా పండును పురస్కరించుకొని రెండేసి చీరెలను పంపిణీ చేయాలని నిర్ణ యించింది. నాణ్యత విషయంలో ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది.చీరల పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. చీరెలను జిల్లాలోని మండలాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో విడతల వారీగా చీరెలు రానున్నాయి. అయితే చీరెలను ఎక్కడ భద్రత పరిచేది స్టాక్ పాయింట్ల వివరాలను ప్రభుత్వం ముందే తెప్పించుకుంది.జిల్లాలోని 7 మండల సమాఖ్యలను చీరలను నిల్వ చేసేందుకు ఎంపిక చేశారు. ఇక్కడి నుంచి మండలాల్లోని స్టాక్ పాయింట్లకు తరలిస్తారు. మండలాల్లో చీరలను నిల్వ చేసే స్టాక్ పాయింట్లను ఇప్పటికే గుర్తించారు. ఇక్కడి నుంచి గ్రామాల వారీగా ఎస్ హెచ్ జీ సభ్యులకు అందించనున్నారు. గతంలో రేషన్ కార్డు ఆధారంగా అందించగా ప్రస్తుతం స్వశక్తి సభ్యుల వారీగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**జిల్లాలో 2 లక్షలకుపైగా మహిళా సంఘాల సభ్యులు..**

ఇప్పటికే జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఎన్ని సంఘాలు ఉన్నా యి.? ఎంత మంది సభ్యులు ఉన్నారు.? అనే లెక్కలు తీశారు. అంతే గాకుండా మెప్మా సిబ్బందికి పంపిణీ బాధ్యతలను అప్పగించారు. కామారెడ్డి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1,79,417 మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో 24,272 మంది సభ్యులు ఉన్నారు. మొత్తం 2,03,689 మంది మహిళా సంఘ సభ్యులు ఉన్నారు.వీరందరికి చీరల పంపిణీ జరగనుంది. డ్రెస్ కోడ్ లో భాగంగా అన్నీ ఒకే రంగుతో ఒకే విధంగా ఉంటాయి. మహిళా సంఘాల సభ్యులకు సంవత్సరానికి రెండేసీ చీరలు పంపిణీ చేస్తారు. కానీ ఈ సారి మాత్రం ప్రస్తుతం ఒక చీర నే పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళా సంఘాలకు చీరలను ఇవ్వడం ఇదే మొదటి సారి. గత సంవత్సరం ఇవ్వలేదుఅంతకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు కూడా చీరెలను పంపిణీ చేసేది. మెప్మా సభ్యులకు కూడా చీరెలను పంపిణీ చేస్తారు. మహిళకు రెండు రకాల చీరలను అందిస్తుండగా ఇందులో ఆరున్నర మీటర్ల చీరలు, 9 మీటర్ల చీరలు ఉంటాయి. చీరల పంపిణీకి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందించనున్న చీరలు చేనేతవి కావడమే కాకుండా చాలా మన్నికగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఒక్కోక్క చీర సుమారు రూ. 800 విలువ ఉంటుందని చెబుతున్నారు.ఎస్ హెచ్ జీ సభ్యులకు పంపిణీ చేసే చీరెలను రాష్ట్రంలోని వరంగల్ జిల్లాతో పాటు కరీనగర్, సిరిసిల్ల జిల్లాలోని పలు ప్రాంతాల్లో తయారు చేయించారు. టెస్కో పెట్టిన ఆర్డర్ ప్రకారం ఆ సంస్థ ఇచ్చిన డిజైన్, రంగుల మేరకే చీరలను నేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్ ఎంపిక చేసిన డిజైన్లలో చీరలు తయారయ్యాయి. మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ చీరలను రేవంతన్న కానుకగా అందించేందుకు ఏర్పాట్లు చేయడంతో స్వయం సహాయక సంఘాల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రూప్-1 నియామకాలకు లైన్ క్లియర్

-మొదటిపేజీ తరువాయి

కుదరకుంటే రీ ఎగ్జామ్ కండక్ట్ చేయాలంటూ రిక్రూట్‌మెంట్ బోర్డుకు 8 నెలల గడువు విధించింది. ఈ తీర్పుతో ర్యాంకర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయగా.. మరోవైపు టీజీపీఎస్సీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ రిట్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. సింగిల్ బెంచ్ తీర్పును అసంబద్ధంగా అడ్వొకేట్ జనరల్ వాదించారు. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నిర్వహించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పారదర్శకంగా పరీక్ష నిర్వహించింది. గ్రూప్-1 నిర్వహణ రూల్స్‌లో.. రీవాల్యుయేషన్ అనేది లేదు. కేవలం రీకౌంటింగ్ మాత్రమే ఉంది. కాబట్టి ఈ తీర్పు సహేతుకం కాదు అని డివిజన్ బెంచ్(%వశ్రీఖఅస్త్రుఖఋ ఎఅస్త్రష్ట జశీబతీ ఱఐజఱంఆశీఅ దీవఅఎష్ట్ర%) దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న డివిజన్ బెంచ్.. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ నియమకాలు జరుపుకోవచ్చని క్లియరెన్స్ ఇచ్చింది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం?

-మొదటిపేజీ తరువాయి

ఎంపీటీసీలు, 565 ఎంపీపీలు, 565 జడ్పీటీసీలు, 31 జడ్పీ చైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ సోమవారం రాత్రి వరకు ముమ్మరంగా సాగింది. వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు, సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవోలు, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా కలెక్టర్లు, జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్లు ఖరారు చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీసీ రిజర్వేషన్లకు 2024 కుల సర్వే వివరాలను పరిగణనలోకి తీసుకుని ఖరారు చేసినట్లు సమాచారం. దీంతో ప్రభు త్వం పరిశీలన తర్వాత ప్రత్యేక జీవోను జారీ చేస్తుంది. విశ్వసనీయ సమాచారం మేరకు 42 శాతం బిసి రిజర్వేషన్ల విధానం అమలైతే బీసీలకు 13 జడ్పీ, 237 ఎంపీపీ, జడ్పీటీసీ, 2,421 ఎంపీటీసీ, 5,359 పంచాయతీ స్థానాలు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం అధికారికంగా జీవో వచ్చిన తర్వాత మాత్రమే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇక ఎస్సీ, ఎస్‌టి కులాలకు 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2019 ఎన్నికల్లో 2,345 గ్రామ పంచాయతీలు, 90 జడ్పీటీసీలు, 95 ఎంపీపీలు, 1,011 ఎంపీటీసీ స్థానాలను బీసీలకు కేటాయించింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ని నిలబెట్టుకునేందుకు వీలుగా బిసిల రిజర్వేషన్లను పెంచేలా ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలోఆమోదించిన బిల్లుపై కేంద్రం నుంచి ఇంకా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. మరోవైపు హైకోర్టు విధించిన గడువు సెప్టెంబర్ 30 సమీపిస్తుండటంతో ప్రభుత్వం జీవో జారీ చేసి రిజర్వేషన్లను అమలు చేసేలా ప్రత్యామ్నాయ మార్గాన్ని అనుసరిస్తోంది. దీంతో ఈ ప్రక్రియను కొనసాగించేందుకు గడువు పొడిగించాలని హైకోర్టును కోరే యోచనలో ప్రభుత్వం ఉంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ జీవో తదితర అంశాలపై రానున్న రెండు మూడు రోజుల్లోనే జరిగే సీఎం, మంత్రుల సమావేశంలో అధికారికంగా ప్రకటన వస్తుందని సమాచారం. కాగా మరో వైపు ప్రభుత్వం నుంచి ప్రత్యేక జీవో విడుదలైన తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధంగా ఉంది.

## ఈనెల 29న స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల?

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామపంచాయతీలు మండలాల పరిధిలో రిజర్వేషన్లు ఖరారు ప్రక్రియ చేపట్టారు. మండలలోని ఎంపీటీసీలు సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీఓలు గ్రామాల్లోని వార్డుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు పూర్తి చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో కలెక్టర్లు సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలను రెండు లేదా మూడు దశల్లో నిర్వహించాలని జిల్లాల కలెక్టర్ల నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు అందాయి. ఒకే దశలో ఎన్నికలు నిర్వహించాలంటే పోలీసు, పోలింగ్ సిబ్బంది ఎక్కువ సంఖ్యలో అవసరం అవుతారని, అంత మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తమవద్ద లేరని కలెక్టర్లు ఎన్నికల సంఘానికి నివేదించారు. తమ వద్ద ఉన్న సిబ్బంది ఆధారంగా రెండు, మూడు విడతల్లో పోలింగ్ నిర్వహించాలని కోరారు. రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని చిన్న జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లు ప్రతిపాదనలు పంపగా సమస్యాత్మక గ్రామాలు, మండలాలు ఉన్న జిల్లాల కలెక్టర్లు మాత్రం మూడు విడతల్లో ఎలక్షన్స్ నిర్వహించాలని కోరారు.

## అన్నింటిలో విఫలం

-మొదటిపేజీ తరువాయి

పథకం కింద ఆదుకుంటోందని తెలిపారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని.. ఇందుకు ప్రత్యేక జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని వ్యాఖ్యానించారు. 'జీఎస్టీ మేం తెచ్చాం.. తగ్గించాం'రామచందర్ వెల్లడించారు. ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా.. దేశంలో పన్నులు తగ్గించిన ఘనత మోదీది అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కనీసం ఆరోగ్య శ్రీ పథకం నిధులు ఇవ్వలేకపోతోందన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తున్నారని... యూరియా కొరతకు కారణం కాంగ్రెస్ పాలన వైఫల్యమంటూ వ్యాఖ్యలు చేశారు. కమిషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసమే తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పాలన చూశారని.... కాంగ్రెస్ పాలన చూశారని.. ఒక్కసారి బీజేపీని ఆశీర్వదించాలని కోరారు.

**రాష్ట్ర పదాధికారులకు రామచందర్ రావు సూచనలు**

'హైదరాబాద్ వదిలేద్దాం.. గ్రామాలకు వెళదాం. కేంద్ర పథకాలను ప్రజలకు వివరిద్దాం. తెలంగాణకు ఇప్పటి వరకు 12 లక్షల కోట్ల రూపాయల నిధులను ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలను, తప్పిదాలను ప్రజల్లోకి తీసుకువెళ్దాం. జూబ్లీహిల్స్ ఎన్నికలలో విజయం కోసం కష్టపడి పనిచేద్దాం. జూబ్లీహిల్స్, లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఫలితాలు వస్తాయి' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## పత్తి కొనుగోలుకు సీసీఐ యాప్

**అదిలాబాద్ :** రైతులు పత్తి అమ్ముకోవాలంటే మధ్యవర్తుల దోపిడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇలాంటివాటికి చెక్ పెట్టేందుకు సీసీఐ కొత్త యాప్ విధానం తీసుకొచ్చింది. 'కపాస్ కిసాన్' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ సీజన్ రైతులు పంట అమ్ముకునేదుకు తమ వివరాలు, పంట సాగుకు సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేసి స్లాట్ బుక్ చేయాలి.ఇలా చేయడం ద్వారా సెంటర్ల వద్ద రైతుల రద్దీని కంట్రోల్ చేయడమే కాకుండా.. అక్రమాలను అడ్డుకోవచ్చని సీసీఐ అనుకుంటోంది. కపాస్ కిసాన్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత రైతు పేరు, జండర్, డేట్ ఆఫ్ బర్త్, క్యాస్ట్, అడ్రస్, ఆధార్, మె?బైల్ నంబర్, అడ్రస్‌తో రిజిస్టర్ అవ్వాలి. అనంతరం ఏ మార్కెట్‌లో పత్తి అమ్మాలనుకుంటున్నారో ఆ వివరాలు ఎంటర్ చేయాలి.అంతేకాదు భూమి సొంతమా, కౌలుదారా చెప్పాలి. పట్టాదారు పాస్ బుక్ నెంబర్, సర్వే నెంబర్, కౌలత రకం, రైతుకు ఉన్న మె?త్తం భూమి, పత్తి సాగు విస్తీర్ణం, పంట రకం లాంటి వివరాలు ఇవ్వాలి. రైతు ఆధార్ కార్డు, పాస్‌బుక్, రైతు ఫొటోను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. వీటన్నింటితో కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేయాలి. మార్కెట్, తేదీ, టైమ్‌లోనే రైతుకు సంబంధించిన పత్తి కొనుగోళ్లను అనుమతి ఇస్తారు. సెంటర్ల వద్ద రైతులు వెయిట్ చేయాల్సిన పరిస్థితి తప్పుతుంది. స్మార్ట్‌ఫోన్, వ్యవసాయ అధికారుల వద్ద స్లాట్ బుక్ చేసుకోవచ్చు. పారదర్శకంగా పత్తి సేకరణ, మధ్యవర్తులను అరికట్టడానికి, రైతుల భాగస్వామ్యాన్ని క్రమబద్ధీకరించడానికి సీసీఐ కపాస్ కిసాన్ యాప్‌ను తీసుకొచ్చింది. గతంలో వ్యాపారులు రైతుల నుండి తక్కువ ధరలకు పత్తిని కొనుగోలు చేసి, తరువాత దానిని సీసీఐకి కనీస మద్దతు ధరకు విక్రయించారు. ఇప్పుడు కార్పొరేషన్ ఈ పద్ధతిని అరికట్టాలని యోచిస్తోందిమెదక్ జిల్లాలోని ఎంపిక చేసిన కొనుగోలు కేంద్రాలలో యాప్ ఆధారిత సేకరణను పైలట్ ప్రాతిపదికన ప్రవేశపెడుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఈ సంవత్సరం 4.93 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా, సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 3.50 లక్షల ఎకరాలు సాగు చేశారు. సిద్దిపేటలో రైతులు 1.08 లక్షల ఎకరాల్లో, మెదక్‌లో కేవలం 35,000 ఎకరాల్లో పత్తి సాగు చేసినట్లు తెలుస్తోంది.

# జీఎస్టీ తగ్గించడం చారిత్రాత్మకం







**ప్రతి పౌరుడికీ జీఎస్టీ సంస్కరణ ఫలాలు..**
**జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మేలు..**
**చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** ప్రధాని నరేంద్ర మోడీ పన్ను భారం తగ్గించడంతో సామాన్యులకు ఎంతో లబ్ధి చేకూరిందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లు అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద జీఎస్టీ తగ్గించిన ప్రధాని మోడీ చిత్రపటానికి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి తోకల శ్రీనివాస్ రెడ్డి మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జీఎస్టీ సవరణ ప్రజల సంస్కరణ అని అభివర్ణించారు.దీని వల్ల ప్రతి కుటుంబానికీ ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ప్రధాని మోడీ పేదలపై పన్ను భారం పడకుండా జీఎస్టి తగ్గించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.ఈ మేరకు ప్రజలకు అన్నివర్గాలకు వివరించేందుకు పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రజల అభిప్రాయాలను సైతం తెలుసుకున్నట్లు వివరించారు. నరేంద్ర మోడీ ధైర్యం చూసి మూడేళు జీఎస్టీపై అధ్యయనం చేసి పేదలకు ధరలు అందుబాటులో ఉండేలా చేశారని పేర్కొన్నారు.ఈ సంస్కరణ వల్ల ప్రజలకు మేలు చేకూరుతుందని, తగ్గింపు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ఒకప్పుడు



సెల్ ఫోన్లు ఏసీలు కార్లు ఏవి కావాలన్నా ఇతర దేశాల నుంచి తెచ్చుకునే వాళ్ళమని,మోడీ వచ్చిన తర్వాత మన యువశక్తి మేధా సంపత్తులను వినియోగించుకుని మేకిన్ ఇండియా –మేడ్ ఇన్ ఇండియా అని నినాదానికి పరిమితం కాకుండా ఇక్కడే అన్ని వస్తువులు తయారు చేసే విధంగా మార్చారన్నారు.11 ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ నాలుగో ఆర్థిక వ్యవస్థగా వచ్చిందన్నారు.ఇది మూడవ ఆర్థిక వ్యవస్థగా వ్యవస్థగా ఎదగాలని మోడీ కలలు కంటున్నారని అన్నారు. మనమందరం కూడా తోడ్పాటు అందించాలని కోరుకుంటున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,జోగి రవి రావుల భాస్కర్, బుచ్చిరెడ్డి,కొమురయ్య,సంతు గౌడ్,మాజీ డివిజన్ అధ్యక్షుడు అడిగే జనార్ధన్ తలారి చిన్నా,శ్రీకాంత్ రెడ్డి,అడికే మహేందర్ అడికే రాజు,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మి అంజమ్మ సూరెడ్డి వినయ్ రెడ్డి మజర్ సీహెచ్. ప్రభుదాస్ వెంకట రమణ గుప్తా ఎన్ను శంకర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి నరసింహ రెడ్డి,గోపాల్ నాయక్, ఎల్వీ రెడ్డి హనుమంత్ రెడ్డి కుర్మయ్య షకీల్ సచిన్ ఏ.శివ ఉత్తం యాదగిరి,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత,నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్





**డీఎస్పీ నరేందర్ గౌడ్**
**సరైన ధృవపత్రాలు లేని 69 ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలు స్వాధీనం..**
**కార్డన్ సెర్చ్ లో పాల్గొన్న 110 మంది పోలీసులు**


**చేగుంట,సెప్టెంబర్ 24(సూర్యరేఖ)** చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజల భద్రత, నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ అన్నారు.మెదక్ జిల్లా ఎస్పీ టీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో 110 మంది పోలీస్ సిబ్బందితో బుధవారం ఉదయం 6 గంటల నుంచి చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇళ్లలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు.ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నివసిస్తున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.సరైన ధృవపత్రాలు లేని 69 ద్విచక్రవాహనాలు,రెండు ఆటోలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ... అసాంఘిక కార్యకలాపాలపై,పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. స్థానికంగా ఏలాంటి గొడవలకు పోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలని సూచించారు.



నేరాల నివారణ చర్యలలో భాగంగా స్థానిక ప్రాంతాలలో ప్రజలు స్వచ్ఛందంగా కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఆన్‌లైన్ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని,బ్యాంక్ ఖాతా వివరాల కోసం వచ్చే కాల్స్,ఈమెయిల్స్‌కు స్పందించవద్దన్నారు. ఎలాంటి అత్యవసర సమయంలో అయిన డయల్ 100 నంబర్‌కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు,సబ్ ఇన్స్పెక్టర్లు తెలంగాణ స్టేట్ పోలీస్, ఏఆర్ పోలీస్,మహిళా పోలీసులు ఈ కార్డెన్ సెర్చ్ లో పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

**రాజేంద్రనగర్,సెప్టెంబర్24(సూర్యరేఖ)**అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.దేవి శరన్నవరాత్రుల సందర్భంగా డివిజన్ మాజీ అధ్యక్షుడు జి.బాబు రావు ఇంటి ముందు ప్రతిష్టించిన అమ్మవారు మూడవరోజు అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డి.యాదగిరి హరి గోపాల్ దయాకర్ రఘుకుమార్ రెడ్డి జ్ఞానేశ్వర్ గణేష్ రాజు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తి కోసం సొంత బాబాయి హత్య..

**హత్య కేసులో నిందితుల అరెస్ట్..**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్24(సూర్యరేఖ)**ఆస్తి కోసం సొంత బాబాయిని అతి దారుణంగా గొంతు కోసి హత్య చేసిన అన్న కుమారుడు..ఈ సంఘటన బుధవారం ఉదయం వ్యవసాయ వర్సిటీ సమీపంలో బెంగుళూర్ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో ఈ సంఘటన చోటుచేసుకుంది.వివరాలు ఈ విదంగా ఉన్నాయి..కర్ణాటకకు చెందిన మిరాజుద్దీన్(30) పాతబస్తీ బండ్లగూడ హఫీజ్ బాబానగర్ కు చెందిన పండ్ల వ్యాపారి మినాజుద్దీన్ కుటుంబంతో కలసి నివాసం ఉంటాడు.అతను పండ్లవ్యాపారం చేస్తు జీవనం సాగిస్తున్నాడు.మిరాజుద్దీన్ అన్న కుటుంబం రాజేంద్రనగర్ సర్కిల్ ఎంఎం పహడీలో నివాసం ఉంటుంది.మిరాజుద్దీన్ కుటుంబానికి కర్ణాటకలో ఉన్న భూమికి సంబందించిన దృవపత్రాలను తీసుకుని బుధవారం ఉదయం ఎంఎం పహడీలో నివాసం ఉండే అన్న ఇంటికి వచ్చాడు.ఆ తర్వాత ఇంటికి వెళతానని చెప్పగా అన్న కొడుకు అయిన అర్బాజ్ (26) చిన్నాన్న నేను ఇంటి దగ్గర విడిచిపెడతానని మిరాజుద్దీన్ కు చెప్పాడు.తన స్నేహితుడు సులేమాన్ ను పిలిచి కారు తీశాడు. సులేమాన్ కారు నడుపుతుండగా,మిరాజుద్దీన్ డ్రైవర్ పక్క సీట్లో కూర్చుని ఉన్నాడు.వెనుకాల సీట్లో కూర్చున్న ఆర్బాజ్ ఆరాంఘర్ నుంచి కారును గగన పహడ్ వైపు పోనియ్యమని చెప్పి వ్యవసాయ విశ్వవిద్యాలయం సర్వీస్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుకాల నుంచి ముందు సీట్లో కూర్చుని ఉన్న మిరాజుద్దీన్ ను కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని అక్కడే వదిలి పారిపోయాడు.సర్వీస్ రోడ్డులో ఓ వ్యక్తి మృతదేహం ఉండటాన్ని చూసిన బాటసారులు పోలీసులకు సమాచారం అందించారు.రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్,సీఐ క్యాస్ట్రోరెడ్డి,లు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహం వద్ద వేలిముద్రలు సేకరించారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు.మిరాజుద్దీన్ బంధువు ఇమ్రాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని 15 గంటల లోపు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి ఒక కారు,రెండు సెల్ ఫోన్లు,ఒక కత్తి స్వాధీనం చేసుకున్నారు.

**రాజేంద్రనగర్ లో వరుస హత్యలు..**

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస హత్యాలతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు.గత వారం క్రితం రాజేంద్రనగర్ పరిధిలోని కిస్మాత్‌పూర్ బ్రిడ్జి కింద మహిళను అత్యాచారం చేసి హత్య చేసిన సంగతి తెలిసిందే..మైలార్ దేవుపల్లిలో ఓ వ్యక్తిని హత్య చేసేందుకు సుపారీ గ్యాంగ్ యత్నించింది. దీంతో స్థానికంగా కలకలం రేపుతోంది.

## శంషాబాద్‌లో బీజేపీకి షాక్..బీఆర్ఎస్‌లో చేరిన కొలను ప్రదీప్ రెడ్డి



**శంషాబాద్,సెప్టెంబర్ 24(సూర్యరేఖ)** శంషాబాద్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీకి బిగ్?షాక్?తగిలింది.మున్సిపాలిటీలో బీజేపీ సీనియర్ నాయకుడు కొలను ప్రదీప్ రెడ్డి అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.తెలంగాణ భవన్‌లో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శంషాబాద్ ప్రాంతంలో ప్రదీప్ రెడ్డికి మంచి పేరు,ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణ పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు.కొలను ప్రదీప్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు,అభిమానులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు.

## భవాని తల్లి దర్శనం చేసుకున్న జంగి కే గ్రామ వాసి ప్రశాంత్ రెడ్డి



**అందోల్,సెప్టెంబర్24(సూర్య రేఖ)**పురాతన భవాని అమ్మ పల్లెలో భవాని మాత గుడిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఏడాది అమ్మవారి కర్ణతో పంటలు బాగా పండి,వర్షాలు బాగా కురిసి,అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# ఉప్పల్ వెలుగుగుట్ట దేవాలయంలో కాశీ అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీదుర్గా పరమేశ్వరి అమ్మవారు





**ఉప్పల్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ ప్రక్కన వెలుగుగుట్ట దేవాలయం నందు ఆ జగన్మాత శ్రీదుర్గా పరమేశ్వరి అమ్మవారు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజు ఒక అలంకరణతో భక్తులకు దర్శనం ఇస్తున్నారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం మూడవ రోజు శ్రీదుర్గా పరమేశ్వరి అమ్మవారు కాశీ అన్నపూర్ణ దేవి అలంకారంలో అత్యంత కన్నుల పండుగగా భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకము, దుర్గాసూక్తము,శ్రీసూక్తంతో మహాభిషేకము, అన్నపూర్ణ అలంకారము,సుహాసినిలచే కుంకుమార్చన,16 రకాల హారతులు,మహా మంగళ హారతి మంత్రపుష్పము,తీర్థప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల మధ్య కన్నుల పండుగ జరిగింది.తదనంతరము చండీ హెూమం పేద పండితులచే నిర్వహించడం జరిగింది. అనంతరం మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ విశేషంగా భక్తుల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. సాయంత్రం6 గంటలకు శ్రీచక్రానికి కుంకుమార్చన,మహా మంగళ హారతి,తీర్థప్రసాద వితరణ,ఎనిమిది గంటలకు ఊంజల్ సేవ దేవాలయ అర్చక సిబ్బందిచే నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమాలకు దేవాలయ అర్చక సిబ్బందితోపాటు దేవాలయ కార్యనిర్వాహణాధికారి,కమిటీ సభ్యులు రఘు, మురళీకృష్ణ,శ్రీకాంత్ రెడ్డి, దాతలు విజయ్ కుమార్, సురేష్ బాబు రాజకుమార్ పాండే,గౌరిగే మల్లేష్ (ఏ.జి.పి) దంపతులు మంజుల లక్ష్మి కవిత సునీత విశేషమైన భక్తులు నడుమున బుధవారం కార్యక్ర పూర్తి అయ్యాయి.

# మల్లాపూర్ డివిజన్ భవానినగర్ కాలనీలో జరుగుతున్న బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవానినగర్ కాలనీ కమాన్ వద్ద రూ.78 లక్షలతో జరుగుతున్న ఆర్సిసి బాక్స్ డ్రైన్ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్,తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...బాక్స్ డ్రైన్ పనుల నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులను సూచించారు.మల్లాపూర్ డివిజన్లో డ్రైనేజీ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన కొత్త పైప్ లైన్లను నిర్మించేందుకు నిధులు తీసుకువస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామపంచాయతీ హయాంలో వేసిన డ్రైవ్ లైన్ల మూలంగా ప్రస్తుతం పెరిగిన జనాభా కనుగుణంగా లేకపోవడం డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్, జిఎచ్ఎంసి,కాప్రా సర్కిల్ ఏఈ.శ్రవంతి,స్థానిక నాయకులు కటార్ల భాస్కర్ పైళ్ల ప్రవీణ్ సంతోష్ యాదవ్ రంగారెడ్డి మల్లారెడ్డి రేగళ్ల సతీష్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు బాబు అజీమ్, శ్రీమన్నారాయణ హనుమాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కంతారెడ్డి తిరుపతిరెడ్డి






**నిజాంపేట, సెప్టెంబర్ 24 (సూర్యరేఖ)** మండల పరిధి లోని నందిగామ గ్రామా నికి చెందిన విలేకరి కట ్టప్రభాకర్ తమ్ముడు కట్ట శ్రీనివాస్(55) ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది.అలాగే నిజాం పేటకు చెందిన బీఆర్ఎస్ మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,తండ్రి మహమ్మద్ షాబుద్దీన్ (90)ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఇరువురు కుటుంబాలను బుధవారం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంతారెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్అందె కొండల్ రెడ్డి,బాపు రెడ్డి,మాజీ ఎంపిటిసి శ్యామ్ రెడ్డి,మాణిక్ రెడ్డి,మాజీ సర్పంచ్ సంగు స్వామి మావురంరాజు,రెడ్డిశెట్టి రవీందర్ రాములుగౌడ్, నారాగౌడ్, కనకరాజు నాగరాజు,తాడం మల్లేశం,సుర మల్లేశం, నాయకులు తదితరులు ఉన్నారు.

# హెచ్ఎంటినగర్ చెరువు కట్టపై కొనసాగుతున్న వాకింగ్ ట్రాక్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**ఉప్పల్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** హెచ్ఎంటినగర్ చెరువు కట్టపై హెచ్ఎంటినగర్ నుండి హైకోర్టు కాలనీవరకు ఉన్న వాకింగ్ ట్రాక్ మట్టి రోడ్డు గుంతలు ఏర్పడి స్థానిక వాకర్లకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో రూ.17లక్షలతో వాకింగ్ ట్రాక్ రోడ్డును పునరుద్ధరించే పనులు జరుగుతున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా గుంతలను పూడ్చి,మట్టిని వేసి రోడ్డును చదును చేసి వాకింగ్ చేసుకునే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతమైన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నారు.బుధవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కొనసాగుతున్న పనులను స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... కొనసాగుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.స్థానికులు,వాకర్స్ కోరిక మేరకు పనులు చేపట్టడం పట్ల కార్పొరేటర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటికాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు యాదగిరిరెడ్డి,నర్సింగ్ రావు,కిరణ్,మక్బూల్,రామరాజు,సాయి జన్ శేఖర్, కట్ట బుచ్చన్నగౌడ్,విటల్ యాదవ్,భూపాల్ రెడ్డి, దాసరి కర్ణ,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట గ్రామ రైతు రాజేశ్వర్ రెడ్డి,కి సన్మానం




**నిజాంపేట,సెప్టెంబర్24(సూర్యరేఖ)** బోధన్ కమ్మ సంఘంలో జరిగిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320డి ఆధ్వర్యంలో నిజాంపేట మండల కల్వకుంట,కు చెందిన రత్నగారి రాజేశ్వర్ రెడ్డి ఉత్తమ రైతుగా ఎంపిక చేసి రామాయంపేట లయన్స్ క్లబ్ సహకారంతో సన్మానం చేయడం జరిగింది.సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నందుకు లయన్స్ క్లబ్ గుర్తించి ఇంటర్ నేషనల్ డైరెక్టర్ లయన్ బాబురావు,గవర్నర్ అమర్నాథ్ రావు,లు అభినందించి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ సంజయ్ గుప్తా, పరమేశ్వరచారి,లయన్స్ క్లబ్ రామాయంపేట అధ్యక్షులు దేమే యాదగిరి,కార్యదర్శి జీడీ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక శ్రీమంతాలు అక్షరాభ్యాసం..



**నిజాంపేట,సెప్టెంబర్,24(సూర్యరేఖ)**మండల పరిధిలో నార్లపూర్, కల్వకుంట,గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం పోషణ మాసం సందర్భంగా పిల్లల తల్లులకు పోషకాహారాలపై అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం సామూహిక శ్రీమంతం,అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మ సంబరాలు నిర్వహించి గర్భిణీ స్త్రీలు,మునగ ఆకు తినట్లయితే శరీరానికి సరిపడా ఖనిజాలు విటమిన్లు పుష్కలంగా ఉంటాయని,మంచి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఫర్జానా, అరుణ విజయ, శిరీష,గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## నవదుర్గ మాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు..



**ఉప్పల్,సెప్టెంబర్24 (సూర్యరేఖ)** ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద నవదుర్గ మాత యూత్ అసోసియేషన్,"రైడర్ రాజు"ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా బజార్ కృష్ణగౌడ్ ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బజార్ వేణుగౌడ్,పల్లె రాజ్‌కుమార్ గౌడ్,బుర్ర శేఖర్ గౌడ్,పాతగొని గురునాథ్ గౌడ్,జంగారెడ్డి,చిరంజీవి, ముక్కామల ఓంప్రకాష్ గౌడ్,రాము,తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి దేవాలయంలో అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు..



**ఉప్పల్,సెప్టెంబర్24(సూర్యరేఖ)**ఉప్పల్ మహంకాళి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మూడవ రోజు బుధవారం అన్నపూర్ణ దేవి అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి, ధర్మకర్తలు మాశెట్టి రాఘవేంద్ర మీనంపల్లి అండాళు, గుమ్మడెల్లి క్రిష్ణ,ఆలయ అర్చకులు నవీన్ కుమార్,భక్తులు పూజారి హనుమంతు,మంద సుమన్ కృష్ణారెడ్డి కృష్ణారెడ్డి గుమ్మడల్లి రాజు, కనామైన నరేష్,కన్యమైన సురేష్,తీగ గిరిధర్, మీనంపెల్లి తరుణ్,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుర్గామాత స్వాములకు బిక్ష ఏర్పాటు




**నిజాంపేట,సెప్టెంబర్24(సూర్యరేఖ)** మండల కేంద్రంలో దుర్గామాత దీక్ష తీసుకున్న స్వాములకు బుధవారం గ్రామానికి చెందిన జిపి. స్వామి స్వగృహంలో అన్నదాన బిక్షను స్వాములకు అందించారు.ఈ సందర్భంగా దుర్గ మాత స్వాములు మాట్లాడుతూ...దేవి శరన్నవరాత్రులో భాగంగా ప్రతి సంవత్సరం దుర్గామాత సేవ చేయడానికి తొమ్మిది రోజులపాటు మాల ధరించి అమ్మవారికి కటోర ఉపవాస దీక్షతో అమ్మవారికి సేవలందిస్తామన్నారు.దుర్గమాత స్వాములకు అన్న బిక్షను అందించిన కుటుంబానికి దుర్గమ్మ అనుగ్రహం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు చల్మెటి నాగరాజు ఉపాధ్యక్షులు తుమ్మలి రమేష్, కోశాధికారి బజార్ చిన్న తిరుమల్ గౌడ్ లచ్చపేట రాములుగౌడ్ సదాశివలింగం నాయిని వెంకటేశం సిద్ధరాంరెడ్డి రంజిత్ గౌడ్ నాయిని లక్ష్మణ్ నవీన్ శివ కర్ణాకర్ వినయ్ గౌడ్ మహేష్ ప్రశాంత్, బూరుపల్లి శివకుమార్ జీడీ.చంద్రకాంత్ గౌడ్, దుర్గామాత స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రకండ కమిటీ బాధ్యులు ప్రకటించిన విశ్వహిందూ పరిషత్



**బెల్లంపల్లి,సెప్టెంబర్24(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక శిశుమందిర్ పాఠశాలలో విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ క్షేత్ర (ఆంధ్ర రాయలసీమ తెలంగాణ)సంఘటనా మంత్రి గుమ్మళ్ళ సత్యంజీ చేతుల మీదుగా బెల్లంపల్లి ప్రకండ కమిటీ ప్రకటన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ప్రకటనలో బెల్లంపల్లి ప్రకండ కమిటీకి కొత్త బాధ్యులను ఎంపిక చేశారు. అధ్య క్షుడిగా మనోజ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా మిట్ట శ్రీనివాస్ పెట్టం అశోక్, కమల్ లాహొటి ఎంపికయ్యారు. కార్యదర్శిగా దమ్ము సదానందం సహ కార్యదర్శులుగా దాసరి రాజేష్, సిరికొండ మోహన్ దాసరి అఖిల్ గౌడ్,గోవింద ప్రజాపతి నియమితులయ్యారు. కోశాధికారిగా కంచి వేణు ఎంపికయ్యారు.దుర్గా వాహిని సంయోజకగా దమ్మమౌనిక,సహ సంయో జకగా దాసరి సబీరా రాజేష్ బాధ్యతలు చేపట్టారు. మాతృశక్తి సంయోజకగా గడదాసి సరోజన ఎంపికయ్యారు. భజరంగ్ దళ్ సంయోజకగా బండారి శ్రీనివాస్ యాదవ్,సహ సంయోజకులు గా విలాస్ గౌడ్, గౌడిసెల ప్రతాప్,అలగం నితిరాజ్,కచ్చకాయల శ్రీకాంత్ వినోద్ నియమితు లయ్యారు గోరక్షక్‌గా బండారి అశోక్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్య క్షులు రెవెల్లి రాజ లింగు,మంచిర్యాల పెద్దపల్లి జిల్లా సంఘటనా మంత్రి రాజకుమార్, మార్వాడి యువమంచ్ సభ్యులు,ఇతర నాయకులు, కార్యకర్తలు,సభ్యులు పాల్గొన్నారు.

## కోల్ ఇండియా పోటీలకు స్కై జిమ్ బాడీ బిల్డర్లు




**బెల్లంపల్లి,సెప్టెంబర్24(సూర్యరేఖ)** మహారాష్ట్రలోని నాగపూర్ లో వచ్చేనెల అక్టోబర్ నెలలో జరగనున్న కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు బెల్లంపల్లి స్కై జిమ్ బాడీ బిల్డర్లు ఎంపికయ్యారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి సిఈఆర్ క్లబ్ లో మంగళవారం జరిగిన సింగరేణి కంపెనీ బాడీ బిల్డింగ్ పోటీలలో సింగరేణి ఉద్యోగులైన జనగామ మొగిలి 75 కిలోల విభాగంలో,పెసరి అర్జున్ 70 కిలోల విభాగంలో ప్రథమ స్థానం పొంది.కోల్ ఇండియా పోటీలకు ఎంపికయ్యారు.అలాగే పులిశెట్టి కృష్ణ స్వామి 55 కిలోల విభాగంలో పాల్గొని ద్వితీయ స్థానం పొందారు.వీరు గత కొన్ని సంవత్సరాలుగా స్కై జిమ్ లో శిక్షణ పొందుతున్నారు.కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన వీరిని జిమ్ కోచ్ పన్నాల సదానందం,జిమ్ నిర్వాహకులు సిర్ర బాలకృష్ణ, జంబోజు చంద్రశేఖర్,సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

## ముగిసిన లిటిల్ పవర్ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం






**హైదరాబాద్,సెప్టెంబర్24 (సూర్యరేఖ)**మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా,ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని మాధారం గ్రామంలో లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ శిబిరంలో విద్యార్థులు వివిధ సామాజిక కార్యక్రమాలలో పాల్గొని గ్రామ ప్రజలలో చైతన్యం నింపారు.శిబిరం సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం,ఆరోగ్య శిబిరం,ఓటర్ నమోదు అవగాహన,డిజిటల్ పేమెంట్స్,బాలిక విద్య, పాఠశాల మానివేతపై అవగాహన,రోడ్డు భద్రతా కార్యక్రమాలు నిర్వహించబడగా,పల్లె శుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు.చివరి రోజున విద్యార్థులు గ్రమంలోని దేవాలయం,పాఠశాల,బస్ స్టాండ్ మరియు ఇతర ప్రదేశాలలో చెట్ల నాటడం జరిపి, బస్ స్టాండ్ వద్ద పెయింటింగ్ కార్యక్రమం నిర్వహించి గ్రామ అందాన్ని మరింత మెరుగుపరిచారు.ఈ శిబిరంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎం.ప్రశాంత్,సభ్యులు నవీన్ కుమార్,బోధకులు, వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, ప్రజలు ఈ శిబిరాన్ని అభినందిస్తూ విద్యార్థుల కృషిని ప్రశంసించారు. మాజీ సర్పంచ్ శ్రీయాదగిరి ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎం.ప్రశాంత్ అన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు.

### బతుకమ్మ సంబరాలకు తరలివెళ్ళిన మహిళలు..



**ఉప్పల్,సెప్టెంబర్24 (సూర్యరేఖ)**హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ పండుగ సంబరాల్లో భాగంగా బుధవారం నాచారం డివిజన్ నుంచి సుమారు 50 మంది మహిళలు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... తెలంగాణ అస్తిత్వాన్ని తెలిపే పూల పండుగ బతుకమ్మ పండగ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ పండుగ సంబరాలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ మహిళా మాజీ ప్రెసిడెంట్ ప్రీతిరెడ్డి, సాయి జనశేఖర్,కట్ట బుచ్చన్నగౌడ్,విట్టల్ యాదవ్, భూపాల్ రెడ్డి,దాసరి కర్ణ,చంద్రశేఖర్,వాసు,కృష్ణతో పాటు మహిళలు తరలివెళ్లారు.

### మోదీ జీవిత చరిత్ర నమో ఫొటో ఎగ్జిబిషన్ ప్రతిఒక్కరు చూడదగినది..

దేవర శ్రీనివాస్



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జీవిత చరిత్ర మరియు గత11ఏళ్లలో నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, తెలియజేస్తూ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో ఏర్పాటు చేసిన నమో ఫొటో ఎగ్జిబిషన్ పార్టీ శ్రేణులతో కలసి భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ సందర్శించారు.ఈ సందర్భంగా దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్షం కార్యక్రమాల్లో భాగంగా సెప్టెంబర్ 22నుంచి 25వరకు కొనసాగు ఈఎగ్జిబిషన్ ప్రతిఒక్కరు చూడదగినదని,ఎగ్జిబిషన్ లో ప్రధాని శ్రీనరేంద్రమోదీ స్ఫూర్తిదాయక క్షణాలు,చారిత్రాత్మక నిర్ణయాలు,అభివృద్ధి కార్యక్రమాల ఫొటోలు ప్రదర్శించడం జరిగిందన్నారు.

### దేవి నవరాత్రులు పురస్కరించుకొని నల్లపోచమ్మ, ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ పరిధిలోని సంజయ్ నగర్ లోని నల్లపోచమ్మ,ముత్యాలమ్మ ఆలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు ఉ.4గం.లకు పంచామృత అభిషేకం,ఉ.6గం.లకు మహనైవేధ్యం,హారతీ,మంత్ర పుష్పం, ఉ.9గం. లకు చండి హొమం,11గం.లకు శ్రీ లలిత సహస్ర నామ కుంకుమ అర్చన, మధ్యాహ్నం 12గం.లకు మహానైవేధ్యం,హారతి,మంత్ర పుష్పం నిర్వహిండం జరుగుతోందని నిర్వాహకులు పేర్కొన్నారు.అదే విధంగా రాత్రి 7గం.లకు శ్రీలలిత సహస్త్ర నామ స్తోత్ర పారాయణం,8గం.లకు మహానైవేధ్యం,హరతి,మంత్ర పుష్పం,ప్రతిరోజు చండి హొమం ఉంటుందని వివరించారు.

## మంజీరా తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**కొల్చారం ఎస్సై మొహినుద్దీన్**




**కొల్చారం,సెప్టెంబర్24(సూర్యరేఖ)** సింగూరు నుంచి దిగువకు నీరు విడుదల చేసినందున మంజీరా తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొల్చారం ఎస్సై మొహినుద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగూర్ ప్రాజెక్టు నుండి సుమారు 70క్యూసెక్కుల నీరు దిగువకు పెంచడం జరుగుతుందని, నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారని,దీంతో మంజీరా గ్రామాల ప్రజలు,ముఖ్యంగా పశువులు, గొర్రెల కాపర్లు,చేపల వేటకు వెళ్లేవారు మంజీరానది వైపు వెళ్ళకూడదని అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున మండలంలోని మంజీరా తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,మంజీరా నది వైపు వరద ఉధృతితగ్గేవరకు వెళ్లొద్దని ఈ సందర్భంగా కొల్చారం ఎస్సై మొహినుద్దీన్ తెలిపారు.


## సీఎంఆర్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కొల్చారం,సెప్టెంబర్24(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన ఐదుగురికి రూ.1.41 లక్షలు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో సిఎంఆర్ చెక్కులను బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సిఎంఆర్ నిరుపేదలకు అండగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా సీఎంఆర్ చెక్కుల లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, సీఎంఆర్ చెక్కుల లబ్ధిదారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారం బావి దగ్గర బాలసదనం,వృ ద్ధాశ్రమం, ఆకస్మాత్తుగా తనిఖీ..





**నారాయణపేట,సెప్టెంబర్ 24(సూర్యరేఖ)** నారాయణపేట పట్టణంలోని బారం బావి దగ్గర ఉన్నవృద్ధా శ్రమం బాల సదనం హొమ్‌ని సీనియర్ సివిల్ జడ్జి వింధ్యానాయక్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అందరు హొమ్ లో ఉన్నారా,హాజరు పట్టికను పరిశీలించారు.సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు.తదుపరి వృద్ధులని ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు.హొమ్ లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ... వృద్ధులకి చిల్డ్రన్స్,కి ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారికి వెంబడే తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. వసతులను దినవస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత త్రాగునీరు పరిశుభ్రత రిజిస్టరులను సీసీ టీవీ పుటేజిలను మూవ్మెంట్ రిజిస్టట్,ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుంటున్నారా, ఆఫీస ర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా,తగిన రిజిస్టర్లు చూశారు. వచ్చిన సరుకులు,రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా,డైలీ డైరీ,రిజిస్టటర్స్,గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు-రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. ఎప్పటికప్పుడు టాబ్లెట్స్,సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ చూశారు.బెడ్ చీట్స్ రూమ్స్,బాత్రూమ్ వాష్రూమ్స్,ఎప్పటి కప్పుడు క్లీన్‌గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్, ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయని చూశారు ఏలాంటి వస్తువులు తీసుకున్న తగినబిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండ బాత్రూమ్స్,బెడ్ రూమ్స్,క్లీన్‌గా ఉంచాలన్నారు.సొంత బంధువులుగాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా తమ అవసరాలను అడిగి తెలుసుకున్నారు.

# వ్యవసాయ వర్సిటీ - ఎన్ఐపిహెచ్ఎం సంయుక్తంగా పీజీ డిప్లమా కోర్స్





**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 24(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బుధవారం నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్ మెంట్ తో ఒక కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలోని ఉపకులపతి చాంబర్ లో జరిగిన సమావేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ఎన్.ఐ.పి.హెచ్.ఎం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్,లు పరస్పరం అవగాహన ఒప్పందాలను మార్చుకున్నారు.ఈ ఒప్పందం ప్రకారం రెండు సంస్థలు సంయుక్తంగా ఒక ఏడాది కాల పరిమితి కలిగిన "పీజీ డిప్లమా ఇన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ కోర్స్"ను పంటల ఆరోగ్య యజమాన్యంలో నైపుణ్యాభివృద్ధితో కూడిన అంశాలతో ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా రూపొందించి ప్రారంభిస్తున్నట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.ఈ ఒప్పందం జరగడం చాలా శుభ పరిణామమని అని జానయ్య అభివర్ణించారు. వివిధ జాతీయ అంతర్జాతీయ సంస్థలతో కుదుర్చుకునే ఒప్పందాల వల్ల రైతులు, విద్యార్థులు బోధన సిబ్బందికి అత్యంత ప్రయోజనం కలుగుతుందని ఆయనన్నారు. తమ విశ్వవిద్యాలయం అంతర్జాతీయంగా పేరుగాంచిన కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ వెస్టర్న్ సిడ్నీ యూనివ ర్సిటీలతో కూడా ఒప్పందం కుదుర్చుకొందని వివరించారు.గ్రామీణ ప్రాంత ప్రజలు,గ్రామీణ యువతకు ఒక నెల,మూడు నెలల వ్యవధితో స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికల్ని సిద్ధం చేస్తున్నట్లు జానయ్య వివరించారు. వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి గ్రామీణ యువతను సిద్ధం చేసేందుకు నైపుణ్యాభివృద్ధి కల్పించి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు అందించే విధంగా ఈ స్వల్పకాలిక శిక్షణ ఇవ్వనున్నట్లు అల్దాస్ జానయ్య తెలిపారు. విశ్వవిద్యాలయంతో కలిసి నిర్వహించనున్న సంయుక్త పీజీ డిప్లమా కోర్సులో అనువర్తిత దరఖాస్తు చేయబడింది. అంశాలకి అధిక ప్రాధాన్యం ఇస్తామని ఎన్.ఐ.పి.హెచ్.ఎం.డైరెక్టర్ జనరల్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ తెలిపారు.సాగులో రైతుల ఎదుర్కొంటున్న అధునాతన సవాళ్ళకి పరిష్కారాల్ని ఈ కోర్సు చూపుతుందని ఆయన తెలిపారు.కోర్సు చివరలో మూడు నెలలు ఇంటర్న్ షిప్ కల్పించడం ద్వారా డిప్లొమా కోర్స్ చేసే అభ్యర్థులకీ పరిశ్రమల్లో పనిచేసే అవకాశాలు లభిస్తాయని,తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.గత రెండేళ్లలో ఈ కోర్సు పూర్తి చేసుకున్న అందరికీ ఉద్యోగ అవకాశాలు లభించాయని హనుమాన్ సింగ్ వివరించారు.ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్ విద్యాసాగర్, ఎన్.ఐ.పి.హెచ్. ఎం.రిజిస్ట్రార్ కుర్రా శ్రీనివాస్, విశ్వవిద్యాలయం, ఎన్.ఐ.పి.హెచ్.ఎం ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో నవరాత్రి భక్తి,వెలుగులు, అన్నపూర్ణ దేవి ఆశీస్సులతో అన్నదానం







**బెల్లంపల్లి,సెప్టెంబర్24(సూర్యరేఖ)**బెల్లంపల్లి నియోజకవర్గంలోని హనుమాన్ బస్తీ 33వ వార్డులో భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీదుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నపూర్ణ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత భక్తిమయంగా తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా 33వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పోలూ ఉమాదేవి శ్రీనివాస్,మంచిర్యాల ఆర్తో ఎముకల నిపుణులు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ యోగ్గనా శ్రీనివాస్ బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్,డిఇ సాయికిరణ్,ఏఇ నిఖిల్ ఆర్వో ప్రవీణ్,బిల్ కలెక్టర్లు, పట్టణ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది వార్డు ఆఫీసర్ కొట్టె సురేష్ రామకృష్ణ తిరుపతన్న భవాని స్వాములు గోమాస తిరుపతి క్రాంతి అనుదీప్ పటేల్, కృష్ణంరాజు వంశీ సన్నీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా మార్చారు. స్థానిక ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని అన్నపూర్ణ దేవి ఆశీస్సులతో సకల సౌఖ్యాలు కలగాలని పూజలు చేశారు. భక్తి, సామాజిక సౌభ్రాతృత్వం సమన్వయంగా ప్రతిఫలించిన ఈ ఉత్సవం అందరినీ ఆకట్టుకుంది.

# తల్లిపాలు శిశువుకు శ్రేయస్కరం

**పోషకాహార లోపాన్ని అధిగమించడమే లక్ష్యం.!**
**కమ్మదనం గ్రామంలో పోషణ మాసంపై అవగాహన కార్యక్రమం..**
**హాజరైన సూపర్వైజర్ జయలక్ష్మి**



**షాద్ నగర్,సెప్టెంబర్ 24(సూర్యరేఖ)**తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయలక్ష్మి అన్నారు.తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని వెలిజర్ల సెక్టార్ కమ్మదనం గ్రామం అంగన్వాడీ కేంద్రంలో-2లో టీచర్ వీరమణి ఆధ్వర్యంలో బుధవారం "పోషణ అభియాన్,పోషణ మాసం" కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా ముర్రుపాలపై బాలింతలకు,గర్భిణులకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సూపర్‌వైజర్ జయలక్ష్మి మాట్లాడుతూ... పుట్టిన బిడ్డకు 6నెలల పాటు పిల్లలకు ముర్రుపాలు పట్టాలని సూచించారు. తల్లిపాలు సంపూర్ణ ఆరోగ్యం అని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టడంపై అవగాహన కల్పించాలని సూచించారు.గర్భవతిగా నిర్ధారణ అయినప్పటి నుంచి బిడ్డపుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు వేయి రోజుల పాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం,సంరక్షణ పట్ల గర్భిణులు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు కౌమారదశలో ఉన్న బాలికలు గర్భిణులు, పాలిచ్చే తల్లుల పోషకాహార లోపాలను తగ్గించడానికి వారి ఆరోగ్యాలను మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమం పిల్లల జీవితంలో మొదటి వెయ్యి రోజులపై దృష్టి సారిస్తారన్నారు.ఇది పిల్లల అభివృద్ధికి కీలకమైన కాలం అని అన్నారు.ఈ అవగాహనా కార్యక్రమంలో ఏఎన్.ఎం.మల్లికా, ఆశాకార్యకర్తలు సంపూర్ణ,లక్ష్మమ్మ కిశోర బాలికలు గర్భిణీలు తల్లిదండ్రులు చిన్నారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# మోదీ జన్మదినోత్సవం సందర్భంగా రామాయంపేటలో ఉచిత వైద్య శిబిరం





**సేవా పక్షంలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఎంపీ రఘునందన్ రావు**

**రామాయంపేట,సెప్టెంబర్24(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని హరిజనవాడలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో స్థానిక ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయాలనే ధ్యేయంతోనే ప్రధానమంత్రి మోదీ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. పేదవారికి ఉచిత వైద్యం అందించేందుకు 'ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన', 'ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు' ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లోనూ ఉచిత వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి,ప్రతి పౌరుడికి ఆరోగ్య భద్రత కల్పించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమైన శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్ వెలుముల సీద్దరాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి మన్నె ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ చంద్రశేఖర్ పట్టణ ఉపాధ్యక్షులు టంగరి లింగం,మర్కు వెంకటేశం, జొన్నల భారత్,ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నిమ్మల స్వామి,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు వెలుముల రమేష్,నవత్ రాజు నాగరాజు,కటిక కార్తీక్,బాసం అనిల్ కుమార్, నరేష్ యాదవ్ నాంపల్లి కన్నయ్య,బండిగిరి సంతోష్, శ్రీకాంత్ అశోక్ రవి తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు ఇవ్వకుండ జీ.పీ.కార్మికులతో చెలగాటం

### రాష్ట్ర సెంటర్ నుండే వేతనాలు కార్మికుల అకౌంట్లోకి వేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం..

### మాట ఇచ్చి,మూడు నెలలు గడుస్తున్న వేతనాల ఊసు ఎత్తని ప్రభుత్వం..

### గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సుశాంత్..



**నారాయణపేట,సెప్టెంబర్24(సూర్యరేఖ)** జీ.పీ.కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని మండల అధ్యక్షుడుడి.హనుమంతు అన్నారు. ఈ మేరకు ఊట్కూరు మండల కేంద్రంలో కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా,అనంతరం ఎంపీఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడుడి. హనుమంతు మాట్లాడుతూ...చాలి చాలని వేతనాలు(కేవలం నెలకు రూ. 9,500 వేలు ఐదు నెలలగా ఇవ్వకుంటే, కార్మికుల కుటుంబాలను ఎలా పోషించుకుంటారని అన్నారు. జి.పి.కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలిని,జి.పి.కార్మికులకు కనీస వేతనాల జీవో ప్రకారం వేతనాలు అమలు చేయాలని తెలిపారు.ప్రతి నెల5 వ,తేదీలోపు వేతనాలు అకౌంట్ లో వేయాలని, పి.ఎఫ్.ఈ.ఎస్.ఐ.అమలు చేయాలన్నారు.పండగ రోజులు సెలవులు ఇవ్వాలిని మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వెంటనే సమస్య పరిష్కరించాలని,లేని యెడల భవిష్యత్తులో సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.అనంతరం ఎంపిడిఓ మాట్లాడు తూ. పై అధికారుల దృష్టికి తీసుకెళతామని,మా పరిధిలో ఉన్న సమస్యలను పరిస్కారస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సుశాంత్,మండల అధ్యక్షుడుడి.హన్మంతు కాజిమ్ నగేష్ బాబు తిరుపతి రాజు కిష్టప్ప,పెంటప్ప,ఆంజప్ప,లింగప్ప, నర్సింలు,ముబారక్,కథలప్ప,బాలయ్య,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీని విజయవంతం చేయండి






**నారాయణపేట, సెప్టెంబర్ 24 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 29న, నిర్వహించి తలపెట్టిన లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని బంజారా నాయకులు రాజునాయక్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రెస్క్లబ్లో లంబాడీల ఆత్మగౌరవ శాంతిర్యాలీకి సంబంధించిన గోడపత్రికలను బంజారా నాయకులు,విద్యార్థులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే,కుట్ర జరుగుతుందని ఇది లంబాడీల హక్కులకు పూర్తిగా విరుద్ధమన్నారు. ఆర్థికంగా రాజకీయంగా, వెనకబడిన లంబాడీలు అన్ని రంగాల్లో రాణించాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడీల సంక్షేమం కోసం మరికొన్ని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీసేలా కుట్ర జరిగితే సహించేదిలేదని,తమ హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీని నారాయణపేట జిల్లాలోని గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బంజారా నాయకులు విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు...

**మక్తల్ పోలీస్ సబ్ ఇన్స్ స్పెక్టర్ భాగ్యలక్ష్మిరెడ్డి**



**నారాయణపేట,సెప్టెంబర్24 (సూర్యరేఖ)** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా మక్తల్ టౌన్,బస్టాండ్,లో దసరా పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆస్తి రక్షణ,దొంగ తనాల నివారణ, లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. బుధవారం మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు ఆనంద్, శ్రీహరి లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్,తో తనిఖీలు నిర్వహించడం జరిగింది.అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగినరీతిలో పరిశీలించి,ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్, తో వ్యక్తుల వేలి ముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరిపోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసు లకు,లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నేడు కార్వాన్ యూ.పి.హెచ్.సి1లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్..

**డా.శ్రీకాంత్**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు వాస్త్ నారీ సశక్త్ పరివార్ పేరున కార్వాన్ ఎంసిహెచ్ పార్క్ ప్రక్కన గల యూ.పి.హెచ్.సి1 యందు 25వ తేదీ గురువారం ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతోందని డా.శ్రీకాంత్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్ అందుబాటులో ఉండే వైద్యుల వివరాలు తెలుపుతూ..జనరల్ ఫిజిషియన్,గైనకాలజిస్ట్,పిల్లల వైద్యుడు,మానసిక వైద్యుడు,కంటి నిపుణుడు,ఈ.ఎన్.టి నిపుణుడు,డెంటల్ నిపుణుడు డెర్మటాలజీ,స్కిన్ స్పెషలిస్ట్,లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు ఉచిత వైద్య శిబిర సద్వినియోగం చేసుకోవాలని శిబిరానికి వచ్చే వారు తమ తమ ఆధార్ కార్డ్ తప్పనిసరి తీసుకురావాలని డా.శ్రీకాంత్ ప్రజలకు సూచించారు

## కలెక్టరేట్ ముట్టడి ఉన్నందున అంగన్వాడి టీచర్ల ముందస్తు అరెస్టులు..




**నిజాంపేట,సెప్టెంబర్24(సూర్యరేఖ)** మండలంలోని అంగన్వాడి టీచర్లను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడంతో ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం దారుణం అన్నారు. ఈ అరెస్టులకు భయపడేది లేదని,అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ,యశోద, తాండ రజిత,తదితరులు ఉన్నారు

# దుర్గాదేవి మహిమను స్మరింపచేసే ఆధ్యాత్మిక ఉత్సవాలే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





**విజయనగర్ కాలనీ,ఆర్టీసీకాలనీలో ప్రత్యేక పూజలలో పాల్గొన్న మాజి ఎంపిపి,బీఆర్ఎస్ నాయకులు రవీందర్ యాదవ్**

**షాద్ నగర్,సెప్టెంబర్24(సూర్యరేఖ)**దుర్గాదేవి అమ్మవారి మహిమను స్మరింపజేసే ప్రత్యేక ఉత్సవాలు దసరా పర్వదిన అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు అని బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్ అన్నారు.బుధవారం షాద్ నగర్ పట్టణంలోని విజయనగర్ కాలనీ,ఆర్టీసీకాలనీలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపాల వద్ద అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మండపాల ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల అత్యంత ప్రాముఖ్యత కలిగిన పర్వదినమైన దసరా పండుగను పురస్కరించుకొని పది రోజులపాటు అమ్మవారిని దుర్గాదేవి రూపంలో కొలవడం మన ప్రాంత ప్రజల సంప్రదాయమని,శరన్నవరాత్రి ఉత్సవాల లో అమ్మవారిని ప్రత్యేకంగా పూజించడం వల్ల సకల శుభాలు కలుగడంతో పాటు మనశ్శాంతి నెలకొంటుందని అభిప్రాయపడ్డారు. శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక పర్వదినమే కాకుండా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా అమ్మవారి ముందు బతుకమ్మ కోలాటం వంటి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని,అన్ని వర్గాల ప్రజలు ఉత్సవాల లో పాల్గొని భక్తిని చాటడం మన హిందూ ధర్మానికి నిదర్శనమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని అమ్మవారి కృపదయతో పాడి పంటలు పుష్కలంగా పండి తెలంగాణ ప్రజలు సంతోషంగా జీవించే విధంగా అమ్మవారి దయ ఉండాలని వేడుకున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి,మాజీ కౌన్సిలర్లు యుగంధర్ కానుగు ఆనంతయ్య,పిల్లి శేఖర్,నంద కిషోర్ జూపల్లి శంకర్,చెట్ల నరసింహా,సుధీర్, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్,వీరేశం గుప్తా రవి యాదవ్ భిక్షపతి హరిగౌడ్ శరణప్ప నవీన్ భువనేశ్వర్ రెడ్డి,శేఖర్,గుండు అశోక్,నవీన్ పులిజాల నిజాం సుమధీర్ ఆంజనేయులు శ్రీకాంత్‌రాజ శేఖర్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు..

# టీడబ్ల్యూజెఎఫ్..వార్ వన్ సైడే..





**షాద్ నగర్ ఐజేయూ నుంచి టిడబ్ల్యూజేఎఫ్ లో చేరికలు..**
**జిల్లా మహాసభలకు ముస్తాబవుతున్న జర్నలిస్ట్ ఫెడరేషన్ సైన్యం..**
**దేవి గ్రాండ్ లో షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశం..**
**జర్నలిస్టుల ఐక్యతను చాటుదాం..సమస్యలు పరిష్కరించుకుందాం**

**షాద్ నగర్,సెప్టెంబర్ 24(సూర్యరేఖ)** వారు వన్ సైడ్ గా మారింది..షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఐజేయును వీడి పెద్ద ఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని దేవిగ్రాండ్ లో బుధవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరూ సమావేశమై మాట్లాడారు.ఈనెల 26వ తేదీన శుక్రవారం జరగాల్సిన జిల్లా మహాసభలను జయప్రదం చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి జర్నలిస్టులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

**ఐజెయూ నుండి టిడబ్ల్యూజేఎఫ్ లోకి..**

షాద్ నగర్ లో బుధవారం జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో పలువురు ఐజయం నుండి స్టూడియో 18 శ్రీనివాస్,6టీవీ విష్ణు,ఖాజా సోహేల్ శ్రీకాంత్, ఆవుల రమేష్ మల్లేష్ మురళి షకీల్ రియాజ్ తదితరులు టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ నాయకులు ఖాజాపాషా (లడ్డు),రాకేష్, చందు ఆంజనేయులుగౌడ్, సాయి నాథ్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో సంఘంలో చేరారు. వారిని సంఘంలోకి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.

**కలిసికట్టుగా శ్రమిద్దాం..**

షాద్ నగర్ నియోజకవర్గంలో చిన్న పెద్ద తేడా లేకుండా ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పని చేస్తూ జర్నలిస్టు వృత్తికి వన్నె తీసుకురావాలని ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ నాయకులు ఖాజాపాషా (లడ్డు) పిలుపునిచ్చారు.సీనియర్ జర్నలిస్టు రాకేష్ మాట్లాడుతూ...టీడబ్ల్యూజేఎఫ్ వార్ వన్ సైడే అని ప్రకటించారు.మరో సీనియర్ జర్నలిస్టు మొయిజ్ మాట్లాడుతూ.. ఐక్యమత్యంతో కొనసాగినప్పుడే సమస్య పరిష్కారం సులువు అవుతుందని అన్నారు.బిఆర్ కే చందు మాట్లాడుతూ... ఐక్యమత్యంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఇంతకుముందు ఒక లెక్క ఇప్పుడు మరో లెక్క అని జర్నలిస్టులు చైతన్యం అయ్యారని, నియోజకవర్గంలో టీడబ్ల్యూ సంఘటితంగా ముందుకు కొనసాగుతామని చందు అన్నారు. సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ... టిడబ్ల్యూజేఎఫ్ ఐక్యత వర్ధిల్లాలని నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా మెజార్టీ స్థాయిలో టిడబ్ల్యూజేఎఫ్ పూర్తిస్థాయిలో జర్నలిస్టుల ఆధిపత్యాన్ని ప్రదర్శించబోతుందని కొందరికి ఇది కనువిప్పు మేలుకొలుపు అవుతుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా టీడబ్ల్యూ ముందుకు సాగుతుందని అన్నారు. స్టూడియో ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ. టిడబ్ల్యూజేఎఫ్ నాయకత్వం ఎదురులేకుండా వర్ధిల్లుతుందని జర్నలిస్టులు అందరూ ఒకటైతే వార్ వన్ సైడ్ అని అన్నారు.పోలీసు నిఘా కృష్ణ మాట్లాడుతూ... సమస్యల పరిష్కారం కోసం టిడబ్ల్యూ జేఎఫ్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు చేస్తామని ప్రకటించారు.ఈనెల 26న కందుకూరు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఖాజా సోహెల్ మాట్లాడుతూ... అజయ్ నుండి రాజీనామా చేసి తామందరం టీడబ్ల్యూ యూనియన్ లోకి చేరామని ఇది ఎంత సంతోషకరమని వారు పేర్కొన్నారు.ఏళ్ల తరబడి పనిచేసిన సముచిత ప్రాధాన్యత ఇవ్వకపోవడం సభ్యులకు విలువ ఇవ్వకపోవడం లాంటి సంఘటనలు తనను చాలా బాధించాయని ఖాజా సోహెల్ తెలిపారు. యూనియన్లోకి ఆహ్వానించి నందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో ఖాజాపాషా జీ తెలుగు,మచ్చందర్ గౌడ్, ఆంజనేయులుగౌడ్ రాకేష్ రాజ్ న్యూస్, సాయి ఆర్ టీవీ,ఖాజా సొహైల్ వి5,శ్రీను స్టూడియో18,విష్ణు 6టీవీ మొయిజ్ మహాన్యూస్ కృష్ణ పోలీస్ నిఘా, రమేష్ ప్రజావాణి,శ్రీకాంత్ టైమ్స్ 24,షకీల్ డెక్కన్9 రియాజ్,న్యూస్,మల్లేష్ ఏ1,మురళి డి9 న్యూస్ ఇక్బాల్ సిటీ న్యూస్, జగన్,రవితేజ,మోజో టీవీ తదితరులు పాల్గొన్నారు..

# వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు..

**కొల్చారం,సెప్టెంబర్ 24(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వసురాంతండా,వివిధ గ్రామాలలో వరి పంటలను బుధవారం కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు వరి పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వరి పరిశీలించిన దానిలో కంకినాలి, మెడ వేరుపు,కాటుక తెగులు,వరి కాండం కుళ్ళు తెగులు గమనించడం జరిగిందని వారు తెలిపారు. ఒక ఎకరానికి ట్రైఫ్లో సిస్లోబిన్, టేబుకానాలోలు 120



గ్రామ్స్ వాడాలని వారు తెలిపారు.ఈ కార్యక్ర



మంలో కెవికె సైంటిస్ట్ రవి,ప్రతాప్ రెడ్డి ఏవో ఏఈఓ రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగలడంతో లారీలో మంటలు..

**రామాయంపేటలో ఘోర ప్రమాదం తప్పింది..**
**అగ్నిమాపక సిబ్బంది తక్షణ స్పందనతో ప్రాణాపాయం తప్పిన ఘటన..**



**రామాయంపేట,సెప్టెంబర్24(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో బీభత్స దృశ్యం చోటుచేసుకుంది.సీసీ రోడ్డు పనుల కోసం కంకర సరఫరా చేస్తూ వచ్చిన లారీపై విద్యుత్ తీగలు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి అక్కడి వాతావరణం కాసేపు ఉద్రిక్తంగా మారింది.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. వారి సమయోచిత చర్యతో పెద్ద ప్రమాదం తప్పి స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.అధికారుల సమాచారం ప్రకారం లారీ సుమారు 70 శాతం వరకు దగ్ధమై నష్టం వాటిల్లిందని వెల్లడించారు.అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చింది.స్థానికులు మాట్లాడుతూ... విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ముందుగానే తీగలను సరిచేసి ఉంటే ఈ ప్రమాదం తప్పేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు మాత్రం "ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉంది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖకు సూచించామని వెల్లడించారు.

## అన్నపూర్ణాదేవి అవతారంలో దుర్గదేవి అమ్మ వారు..




**నిజాంపేట,సెప్టెంబర్24(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శ్రీదుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీదుర్గ అమ్మ వారు బుధవారం అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు భక్తులకు అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చారు.ప్రతి సంవత్సరం గ్రామస్తులందరూ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో కొలువడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు చల్మెటి నాగరాజు,తమ్మలి రమేష్,తిరుమలగౌడ్,నాయిని లక్ష్మణ్, శివ,మాజీ ఎంపిటిసి పున్న వెంకటస్వామి,జిట్టి వినయ్,నవీన్, రామచంద్ర రెడ్డి,వీరమల్లు లింగం,భరత్, రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత దీవెనలతో అంతా మంచి జరగాలి..

**ఆర్టీసీ కాలనీలో దుర్గమాత పూజా,అన్నప్రసాద కార్యక్రమం**
**పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**






**షాద్ నగర్,సెప్టెంబర్ 24(సూర్యరేఖ)**దుర్గామాత దీవెనలతో ప్రజలందరికీ మంచి జరగాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని ఆర్టిసి కాలనిలో దుర్గామాత మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిఎస్ సుధీర్,కానుగు అనంతయ్య,జూపల్లి కౌసల్య శంకర్,పిల్లి శారదశేఖర్,చెట్ల పావని నర్సింహా,ప్రేమలత యుగేందర్,నాయకులు బిక్షపతి రఘునాథ్ యాదవ్ సాయిక్రిష్ణ,బండారు రమేష్,లక్ష్మి కాంత్ రెడ్డి,బిక్షపతి గంగిరెడ్డి మురళి దినేష్ సాగర్, క్రిష్ణగౌడ్,శ్రీధర్ గౌడ్,నిజాం,అజ్జు,బబ్లు,కోరె రాజు, సుధీర్ సంతోష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు..

# భాగ్యనగర్ కాలనీకి మహర్దశ.!






**ఎమ్మెల్యే శంకర్ చొరవతో తీరినా ఇబ్బందులు..**

**హర్షం వ్యక్తం చేస్తున్న భాగ్యనగర్ కాలనీ వాసులు..**

**షాద్ నగర్,సెప్టెంబర్23(సూర్యరేఖ)** గత పది సంవత్సరాలనుండి అభివృద్ధికి దూరంగా ఉన్న కాలనీకి ప్రస్తుతం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఇబ్బందులు తిరినట్లేనని గ్రంధాలయ జాయింట్ సెక్రటరీ,భాగ్యనగర్ కాలనీకి చెందిన కత్తి చంద్రశేఖప్ప,బీసీ సేన నాయకులు మేకల వెంకటేష్,చందులాల్ హర్ష్యం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలోని భాగ్యనగర్ కాలనీలో సీసీ రోడ్డు లేక వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే శంకర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసి పూర్తి చేయడం జరిగింది.ఇందులో భాగంగా మంగళవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొంకల్ల చెన్నయ్యతో కలసి సీసీ రోడ్డును పరిశీలించి,కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కాలనీలో గతంలో రోడ్డు లేక రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి అనేక ఇబ్బందులు పడ్డామని,నియోజకవర్గం ఎమ్మెల్యే శంకర్ సహకారంతో నేడు ఇబ్బంది తీరిందని అభివృద్ధి కోసం కృషి చేసిన ఎమ్మెల్యే శంకర్ కు రుణపడి ఉంటామని అన్నారు. భాగ్యనగర్ కాలనీ అభివృద్ధికి సహకరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,ఖదీర్,కొంకల్ల చెన్నయ్య, అగ్గనూరు బస్వం అప్ప,తంగేడు పల్లి శంకర్ మేకల వెంకటేష్,చందులాల్,జామాల్పూర్ భీమరెడ్డి నవీన్ చెవుల పల్లి విష్ణు,లకు కాలనీ వాసులు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అగ్నికి ప్లాస్టిక్ గోదాములు ఆహుతి





**అనుమతులు ఉండవు-నిబంధనలు పాటించరు**

**జల్ పల్లి ప్లాస్టిక్ గోదాంలో అగ్ని ప్రమాదం..**

**జల్ పల్లి,సెప్టెంబర్24(సూర్యరేఖ)**జల్ పల్లి మున్సిపాలిటీ,ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో ప్లాస్టిక్ గోదాములు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో మున్సిపల్ అనుమతులు లేకుండా,కనీసం సొసైటీ అనుమతులు కూడా లేకుండా,గృహ నివాసాల మధ్య అక్రమంగా కొంతమంది,ప్లాస్టిక్ గోదాములను ఏర్పాటు చేసుకొని అందులో ప్లాస్టిక్ ను రీసైక్లింగ్ చేసి సొమ్ము చేసుకుంటున్నారు.మధుబన్ కాలనీకి చెందిన శేషు ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో ఓ ప్లాస్టిక్ గోదాము ఏర్పాటు చేసుకున్నాడు. అందులో ప్లాస్టిక్స్ స్క్రాప్ ఉంచి,ప్లాస్టిక్ చిప్స్ తయారు చేస్తుంటాడు. అయితే బుధవారం ఉదయం 4 గంటల సమయంలో ప్లాస్టిక్ గోదాములో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంటలు ఎగేసి పడే సమయంలో దట్టమైన పొగలు కమ్ముకోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఈ విషయాన్ని స్థానికులు పహాడీ షరీఫ్ పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.ప్లాస్టిక్ కావడంతో గోదాం పూర్తిగా ఖాళీ బూడిదయ్యింది. అయితే వాటికి సంబంధించిన యజమానులు మున్సిపల్ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా కనీసం ఫైర్ సేఫ్టీ నిబంధనలు కూడా పాటించకుండా దందాలు కొనసాగిస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు. అసలే ప్లాస్టిక్ చిన్న పొరపాటు జరిగిన పెద్ద ప్రమాదమే జరుగుతుందన్న విషయాలను లెక్కచేయకుండా ఇలాంటి అగ్ని ప్రమాదాలకు కారకులవుతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో కొన్ని వందల ప్లాస్టిక్ గోదాములు ఉన్నాయని ఇలాంటి ప్లాస్టిక్ గోదాముల వలన స్థానిక ప్రజలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని,ఆస్తి నష్టం రూ.8 లక్షల వరకు జరిగిందని గోదాం యజమానులు తెలియజేశారు.అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వెలసిన ప్లాస్టిక్ గోడౌన్లపై,ప్లాస్టిక్ పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ ప్రజలు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బతుకమ్మ సంబరాలకు తరలివెళ్లిన మహిళలు





**కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్**

**ఉప్పల్,సెప్టెంబర్24(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ తెలంగాణ కేసరి పిలుపు మేరకు పీపుల్స్ ప్లాజా,నెక్లెస్ రోడ్డులో జరిగే బతుకమ్మ సంబరాలకు చిలుకానగర్ మహిళాతో కార్పొరేటర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ బయలుదేరి వెళ్లి సంబరాల్లో పాల్గొన్నారు.మాజీ మంత్రి,సిరిసిల్ల శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు,ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబురాలు కార్యక్రమానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహిళాతో భారీ ర్యాలీగా వెళ్లి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగ బతుకమ్మ అని,యావత్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకునే పండగ బతుకమ్మ పండగని,దేశ విదేశాలకు ఈ పండుగ గొప్పతనాన్ని చాటి చెప్పిన ఘనత కేసీఆర్ దేనని గుర్తు చేశారు. దేశ విదేశాల్లో కూడా బతుకమ్మ పండుగను ఎంతో గొప్పగా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరుకున్న శరన్నవరాత్రులు

**అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు**



**షాద్ నగర్ టౌన్,సెప్టెంబర్24(సూర్యరేఖ)**షాద్ నగర్ పట్టణం ఈశ్వర్ కాలనీలో నెలకొల్పిన అమ్మవారు బుధవారం మూడవరోజు అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనం ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా మహిళలు, చిన్నారులు కలసి దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వం..

**విజయవంతమైన బీఆర్ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమం..**



**నారాయణపేట,సెప్టెంబర్24(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు రైతు బీమా,రైతులకు యూరియా,అందించడంలో పూర్తిగా విఫలమైన సందర్భంగా అట్టి ప్రభుత్వానికి వ్యతి రేకంగా బుధవారం నారాయణపేట జిల్లా కృష్ణ మండలం, టైరోడ్ కూడలిలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..రైతులకు వ్యతిరేకంగా నడుచుకున్న ప్రతి ప్రభుత్వం కూలిపోయిందని,బీఆర్ఎస్ హయంలో రైతులకు అనుకూలంగా యూరియా లభించిందని,ఈ రైతు వ్యతిరేక ప్రభుత్వం కూలిపోయే రోజు అతి దగ్గరలోనే ఉందని పేర్కొన్నారు.కార్యక్రమానికి నియోజకవర్గ రైతులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ వైస్ చైర్మెన్ గా పెండ్యాల శ్రీధర్..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్24(సూర్యేరేఖ)**ఈ నెల 26వ తేదీన చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని వేడుకలను రవీంద్రభారతిలో నిర్వహించనున్నట్లు పెండ్యాల శ్రీధర్ తెలిపారు.ఆయనను తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ ద్వారా ఆయనను వైస్ చైర్మెన్ గా నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చాకలి ఐలమ్మ నేటి యువతకు ఆదర్శమన్నారు.ఆమె జయంతి ఉత్సవాలకు చాకలి ఐలమ్మ జయంతి కమిటీ 2025 వైస్ చైర్మన్ గా తనను ఎన్నుకున్నారన్నారు.ఈ మేరకు చొరవతో పని చేయడం జరుగుతుందన్నారు.

# నారాయణపేటలో అట్టహాసంగా బతుకమ్మ సంబరాలు

**ముఖ్యఅతిథులుగా హాజరైన కలెక్టర్,ఎమ్మెల్యే**

**నారాయణపేట, సెప్టెంబర్24(సూర్యరేఖ)** బతుకమ్మ కేవలం పండుగమాత్రమే కాదు తెలంగాణ అస్తిత్వానికి సంస్కృతికి ప్రతీకగా నిలిచిందని,స్త్రీల ఐక్యతను సామాజిక కలయికను ప్రోత్సహిస్తుందని నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో నగర పురపాలికశాఖ ఆధ్వర్యంలో బారం బావి వద్ద బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల వేడుకకు కలెక్టర్,ఎమ్మెల్యే ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోన్న బతుకమ్మ వేడుకలు ఈనెల 21నుంచి 30వరకు ప్రతి రోజు ఒక్కో ప్రభుత్వశాఖ ఆధ్వర్యంలో జరుగుతాయని బుధవారం పురపాలికశాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాట్లు చక్కగా చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి ఎంతో ఉత్సాహంతో వచ్చారని,మహిళలంతా కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ నెల 30న సద్దుల బతుకమ్మ వేడుకలను ఇదే బారంబావి ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించుకుందామని చెప్పారు.అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి మాట్లాడుతూ.. పూలతో అలంకరించి గౌరీ దేవికి కృతజ్ఞతలు తెలుపుతూ..ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ జరుపుకునే స్త్రీల పండుగే బతుకమ్మ పండుగ అన్నారు.పూలను పూజించే మన సంస్కృతి గొప్పదన్నారు.అనంతరం అక్కడ రకరకాల



పూలతో ఎనిమిది అడుగుల ఎత్తులో పేర్చిన బతుకమ్మకు గౌరీ దేవికి,బారం బావిలో గంగాదేవికి కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలుచేసి బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. చిన్నారులు యువతులు మహిళలతో కలిసి కలెక్టర్,ఎమ్మెల్యే బతుకమ్మ ఆట లాడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి డిఆర్డిఓ మొగులప్ప,పురపాలక కమిషనర్ గోల్కొండ నర్స య్య,డి.పి.ఆర్.ఓ. రషీద్,ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు బండి వేణు గోపాల్, సుధాకర్,సరాఫ్ నాగరాజ్,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రసన్నకుమారి నగర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శారదా,కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సలీం,పురపాలక ఇంజినీర్ మహేష్, మేనేజర్ అజీమ్,మెప్మా అధికారి శివకుమార్ ఆర్పీలు మహిళా సంఘాల సభ్యులు యువతులు, చిన్నారులు పాల్గొన్నారు.

**మహిళలకు గాజులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..**

బారంబావి వద్ద బుధవారం రాత్రి జరిగిన బతుకమ్మ సంబరాలకు ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మె ల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు.ఒక స్టాల్ లో విక్రయానికి ఉంచిన మట్టి గాజులను చూసిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్ని రకాల గాజులను అక్కడున్న మహిళలకు పంపిణీ చేశారు.గాజులు కొన్నందుకు గాను స్టాల్ నిర్వాకురాలికి ఐదు వేల రూపాయలను ఎమ్మెల్యే ఇచ్చారు.ఎమ్మెల్యే చేతుల మీదుగా గాజులు తీసుకున్న మహిళల మోములలో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

# నేరరహిత సమాజం కోసం కఠిన చర్యలు తప్పవు







**చేగుంటలో కార్డెన్ సర్చ్..**
**69 బైకులు,2 ఆటోలు స్వాధీనం..**
**తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్**

**రామాయంపేట, సెప్టెంబర్24(సూర్యరేఖ)** మెదక్ ఎస్పీ టీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు చేగుంట మండల కేంద్రంలో మంగళవారం తెల్లవారుజాము విస్తృతంగా కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో 110 మంది పోలీసు సిబ్బందితో ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.ఉదయం 6 గంటల నుంచే పలు వీధుల్లో పోలీసులు గాలింపు చేపట్టగా,సరైన ధృవపత్రాలు లేని 69 ద్విచక్ర వాహనాలు,2 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు.డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజల్లోని అభద్రత భావం తొలగించి భరోసా కల్పించడమే కార్డెన్ సర్చ్ ఉద్దేశం అన్నారు.సరైన ధృవపత్రాలు లేని వాహనాలు కొనుగోలు చేయవద్దని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని హెచ్చరించారు.అంతేకాక,సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు."నేరరహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గంజాయి,డ్రగ్స్,అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.స్థానికులు పోలీసుల విస్తృత తనిఖీలను ప్రశంసిస్తూ.. ఎటువంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. గంజాయి డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.


# అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్త





**రాజేంద్రనగర్, సెప్టెంబర్24(సూర్యరేఖ)** దేవి శరన్న నవరాత్రిలో భాగంగా బాబుల్ రెడ్డినగర్ లోని శ్రీపోచమ్మ దేవాలయంలో 3వ రోజు శ్రీఅన్నపూర్ణ దేవి అలంకారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా దేవాలయంలో అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమము దుర్గామాత మహిళ గ్రూప్ సేవ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గ్రూప్ వారు ప్రతి సంవత్సరం బతుకుమ్మ లలిత పారాయణం పారాయణం కుంకుమార్చన దాండియా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. దుర్గామాత గ్రూప్ శివ,విజయలక్ష్మి శోభారాణి సుమిత్ర భారతి సంధ్య శిల్ప పూజ స్వప్న సింధుజ లక్ష్మి జ్యోతి కవిత మహేశ్వరి తిరుపతి కే.సంధ్యా,మౌనిక లక్ష్మి జ్యోతి హారిక, కాంగ్రెస్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా శంకర్ పల్లపు జగన్,కిషోర్ సోమ సందీప్ లింగం కృష్ణ బక్కపోల కుమార్,బెల్లంపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థసారథి పొదుపు సంఘంలో రూ.17 లక్షల దసరా బోనస్..



**రాజేంద్రనగర్, సెప్టెంబర్24(సూర్యేరేఖ)** పార్థసారథి పొదుపు సంఘంలో ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం సైతం దసరా బోనస్ ను రూ.17 లక్షలు సభ్యులకు అందజేశారు.సంఘం స్థాపించి 37 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని నిర్వాహకులు వివరించారు.సంఘం మొత్తం టర్నోవర్ రూ.11 కోట్లుగా ఉందని సంఘం సభ్యులు వెల్లడించారు.

## మామిడిపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్24(సూర్యేరేఖ)** వెంకటేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.బుధవారం మామిడిపల్లిలోని శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రకాష్ గౌడ్ ను ఘనంగా సత్కరించారు.శాలువాతో సత్కరించి,స్వామి వారి జ్ఞాపికను బహూకరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. స్వామి వారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వామివారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించారు.ఆలయ పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఎన్నికలు..



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 24(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం సర్కిల్, డివిజన్ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్,కంపెనీ సెక్రటరీ కరెంట్ రావ్,సరూర్ నగర్ సర్కిల్ అధ్యక్షులు హరీష్, వికారాబాద్ అధ్యక్షులుగా రుక్మయ్య వినయ్ సైబర్ సిటీ సర్కిల్ అధ్యక్షులు వేణుగోపాల్,మల్లేష్,ల నేతృత్వంలో ఎన్నికలు జరిగాయి.టిఆర్ విఈ యూనియన్ సర్కిల్ అధ్యక్షులుగా బి.రాజు, సెకరెటరీగా బి.సురేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాము, అడిషనల్ సెక్రటరీగా అర్జున్,కోశాధికారిగా అర్జున్ రావు,ఉపాధ్యక్షులుగా రాకేష్ బిక్కు,డివిజన్ అధ్యక్షులుగా శంకర్రావు,వర్కింగ్ ప్రెసిడెంట్గా కుమార్ జనరల్ సెక్రటరీగా అర్జున్,వైస్ ప్రెసిడెంట్ గా అశోక్,వెంకట్ రాములు వినోద్,కోశాధికారిగా జానకి రాములు,అడిషనల్ సెక్రటరీగా ఉదయ్ కుమార్, ఎమ్మార్పీ డివిజన్ విభాగం సంఘం అధ్యక్షులుగా రాము సెక్రటరీగా సురేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా సరిత లను ఎన్నుకున్నారు.

**కేసు దర్యాప్తు చేస్తున్నారు.**

**హత్య కేసులో నిందితుల అరెస్ట్**

**దిశ, రాజేంద్రనగర్:**

బండ్లగూడ హఫీజ్ బాబానగర్ కు చెందిన పండ్ల వ్యాపారి మినాజుద్దీన్ గొంతు కోసి హత్య చేసిన ఇద్దరు నిందితులను రాజేంద్రనగర్ పోలీసులు 15 గంటల లోపు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి ఒక కారు,రెండు సెల్ ఫోన్లు,ఒక కత్తి స్వాధీనం చేసుకున్నారు.ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించారు.

**యువకుడి గొంతు కోసి దారుణ హత్య..వరుస హత్యలతో భయాందోళనకు గురవుతున్న ప్రజలు**

వరుస హత్యలతో రాజేంద్రనగర్ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.వారం రోజుల క్రితం ఓ మహిళపై అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనను పోలీసులు చేధించిన తెల్లారే మరో హత్య కావడంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు.బుధవారం ఉదయం రాజేంద్రనగర్లో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు.వ్యవసాయ వర్సిటీ సమీపంలో బెంగుళూర్ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యమైంది. రక్తపు మడుగులో పడి ఉన్న యువకుడి మృతదేహాన్ని స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు.ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అతి కిరాతకంగా కత్తితో గొంతుకోసి హత్య చేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయి.అయితే ఎక్కడో హత్య చేసి ఇక్కడ పడేసినట్లుగా పోలీసుల అనుమానం వ్యక్తం చేశారు.క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సాయంతో ఆధారాలను సేకరించారు.ఈ హత్యపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.సర్వీస్ రోడ్డుపై ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# నాగార్జున 100వ సినిమా డైరెక్టర్ ఇతడే.. అప్పుడే రిలీజ్ ప్లాన్ కూడా..?



ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీవలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ (%=ఖ ఖుతీష్ట్రఅఎ%) డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ టెల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# ఆ మాట నేనెప్పుడూ అనలేదు




మలయాళ యంగ్ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ఇటీవల 'కొత్త లోకా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. సూపర్ హిట్‌గా నిలవడంతో పాటు కళ్యాణి మొట్టమొదటి ఫీమేల్ సూపర్ హీరోగా పేరు దక్కించుకుంది. అలాగే భారీ కలెక్షన్లు రాబడుతూ థియేటర్స్‌లో సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోంది. ఈక్రమంలో.. కళ్యాణి ప్రియదర్శన్ వరుస ఇంటర్వ్యూలో పాల్గొంటూ పలు కామెంట్స్ చేస్తోంది. ఇక ఇటీవల ఆమె "ఎంతో ఆస్తి ఉన్నప్పటికీ జీవితం విలువ తెలియాలన్న ఉద్దేశ్యంతో మా తల్లిదండ్రులు తనను తన తమ్ముడిని చిన్నతనంలో వియత్నాంలోని ఓ అనాథాశ్రమంలో ఉంచారని.. అక్కడ అనాథ పిల్లలతో కలిసి ఉంటూ వాళ్లు తినే ఆహారమే తిన్నామని అనడం గమనార్హం. నేలపైనే పడుకున్నాం. ఆ అనుభవం జీవితం విలువ ఏంటో నేర్పించింది అని చెప్పుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇక ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతున్నాయి. ఈ విషయం కాస్త కళ్యాణి ప్రియదర్శన్ కంట పడటంతో ఈ అమ్మడు స్పందించి ట్విస్ట్ ఇచ్చింది. ఈ విషయంపై క్లారిటీ ఇస్తూ కీలక విజ్ఞప్తి చేసింది. "ఈ మాట నేనెప్పుడూ అనలేదు. దయచేసి ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం ఆపండి. అసలు నేను అన్నానా లేదా? అనే విషయం తెలుసుకోకుండా తప్పుడు వార్తలు సృష్టిస్తున్నారు. ఇవన్నీ ఫేక్ నమ్మకండి. దయచేసి మీడియా వారు వార్తలు రాసేముందు నిజమా కాదా? అని ధృవీకరించుకోండి. ఈ తప్పుడు వార్తల వల్ల నా కుటుంబ సభ్యులు బాధపడుతున్నారు" అని చెప్పుకొచ్చింది.

# మిరాయ్ టీం సంచలన నిర్ణయం



పవన్ కళ్యాణ్ అభిమానులకు శుభవార్త. 'పవర్ స్టార్' నటించిన 'ఓజీ' సినిమా విడుదల నేపథ్యంలో, తేజ సజ్జా నటించిన 'మిరాయ్' సినిమా నిర్మాణ బృందం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న 'మిరాయ్' సినిమాను గురువారం నాడు ప్రదర్శించకుండా, ఆ స్క్రీన్లను పవన్ కళ్యాణ్ 'ఓజీ' సినిమాకు కేటాయించారు. ఇది తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఆరోగ్యకరమైన పోటీకి ఉదాహరణగా నిలుస్తోంది.

సెప్టెంబర్ 12న విడుదలైన 'మిరాయ్', ఇప్పటికీ అనేక థియేటర్లలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఈ సినిమా ఇప్పటికే రూ. 150 కోట్ల మార్క్‌ను దాటే దిశగా సాగుతోంది. పవన్ కళ్యాణ్ 'ఓజీ' విడుదల రోజు అయిన గురువారం నాడు, తమ సినిమాను ప్రదర్శించకుండా అన్ని థియేటర్ల స్క్రీన్లను 'ఓజీ' సినిమాకు కేటాయించాలని 'మిరాయ్' టీం నిర్ణయించుకుంది. శుక్రవారం నుంచి యథావిధిగా 'మిరాయ్' ప్రదర్శనలు కొనసాగుతాయి. పవన్ కళ్యాణ్ మీద గౌరవంతో తీసుకున్న ఈ నిర్ణయంపై 'మిరాయ్' టీంకు సినీ వర్గాల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా, పెద్ద సినిమాలు విడుదలైనప్పుడు చిన్న సినిమాల ప్రదర్శనలు నిలిచిపోవడం సహజం. కానీ, మంచి వసూళ్లు సాధిస్తున్న ఒక సినిమా స్వచ్ఛందంగా మరో సినిమా కోసం వైదొలగడం ఒక అరుదైన, ప్రశంసనీయమైన చర్య. ఇది సినిమా పరిశ్రమలో మంచి వాతావరణాన్ని ప్రోత్సహిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'మిరాయ్' సినిమా విజయవంతంగా నడుస్తున్న ఈ సమయంలో, ప్రేక్షకులను మరింత ఆకట్టుకోవడానికి ఇటీవలే 'వైబ్ ఉంది' అనే పాటను కూడా సినిమాలో జతచేశారు. ఈ కొత్త పాటతో సినిమాకు మరింత బలం చేకూరిందని చెప్పవచ్చు.



# బన్నీ మాత్రమే నన్ను ఎంకరేజ్ చేశాడు



తమన్నా.. దాదాపు ఇరవై ఏళ్లుగా సినిమాలు చేస్తూనే ఉంది. కుర్రహీరోయిన్లు వస్తున్నా వాళ్లకి పోటీగా హీరోయిన్, స్పెషల్ సాంగ్స్ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తోంది. అయితే తాను ఇప్పుడు ఇలా ఉండటానికి అల్లు అర్జున్ కూడా ఓ కారణం అని చెప్పుకొచ్చింది. రీసెంట్‌గా 'డూ యూ వాన్నా పార్ట్నర్' అనే వెబ్ సిరీస్?లో లీడ్ రోల్ చేసింది. దీని ప్రమోషన్స్ కోసం ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ బన్నీ గురించి ఆసక్తికర విషయాన్ని చెప్పుకొచ్చింది. 'అప్పట్లో తెలుగు, తమిళంలో అన్ని రకాల కమర్షియల్ సినిమాలు చేశాను. ప్రతి దానిలోనూ నాలుగైదు సాంగ్స్ ఉండేవి. కానీ అల్లు అర్జున్ మాత్రమే 'బద్రీనాథ్' కోసం నేను కూడా తనతో పాటు సరిసమానంగా డ్యాన్స్ చేయాలని ప్రోత్సాహించాడు. ఫ్లోర్ మూమెంట్స్ నేను కూడా చేస్తానని చెప్పి దర్శకుడిని ఒప్పించి తొలి అవకాశమిచ్చాడు. ఈ మూవీ రిలీజైన తర్వాత నాకు డ్యాన్స్ చేసే ఛాన్సులు చాలా వచ్చాయి. స్పెషల్ నంబర్స్‌కి పాపులర్ అయ్యాను' అని తమన్నా చెప్పుకొచ్చింది. తమన్నా చెప్పింది చూస్తుంటే నిజమే అనిపిస్తుంది. ఎందుకంటే గత కొన్నేళ్లలో బాలీవుడ్?లో హిట్ స్పెషల్ సాంగ్స్ ఈమె కనిపించింది. 'ఆజ్ కీ రాత్', నషా, స్పింగ్ జరా, గఫూర్.. ఇలా తదితర పాటల్లో ఓవైపు గ్లామర్ చూపిస్తూ మరోవైపు తన అందచందాలతో అందరినీ మంత్రముగ్దుల్ని చేసింది. అలానే అ?ల్లు అర్జున్ ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ కావడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని చెప్పింది.

తమన్నా వ్యక్తిగత విషయానికొస్తే ప్రస్తుతం ఈమె వయసు 35 ఏళ్లు. వయసు పెరుగుతున్నా సరే ఈమెకు అవకాశాలు వరసగా వస్తూనే ఉన్నాయి. అలానే మొన్నమొన్నటివరకు నటుడు విజయ్ వర్మతో డేటింగ్ చేసింది. పెళ్లి కూడా చేసుకుంటారేమోనని అందరూ అనుకున్నారు. కానీ వీళ్లిద్దరూ బ్రేకప్ చెప్పేసుకున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,